

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


శ్రీవారి భక్తుడిగా
## సేవచేసే భాగ్యం
టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్ర


11

కల్తీ మద్యానికి, కల్తీ నెయ్యికి, బాబాయి హత్యకు

## టీం 11 బ్రాండ్ అంబాసిడర్



- దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచేశారు
- బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బూత్ మేనేజ్‌మెంట్ వర్క్ షాప్‌లో మంత్రి లోకేష్

4

'కల్తీ మద్యానికి, కల్తీ నెయ్యికి, బాబాయి హత్యకు టీం 11 బ్రాండ్ అంబాసిడర్లు. దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచేశారు. నేడు క్లీన్ చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీం 11 దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టండి' అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 'పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకులు పార్టీకి దూరమవుతారు. ఇది జరగకూడదు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అని మనం జీవితాంతం గుర్తుపెట్టుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా చివరకు వచ్చేది మన దేవాలయమైన టీడీపీ ఆఫీసుకే అని చంద్రబాబు చెప్పారు. పార్టీని మనం బలోపేతం చేసుకోవాలి. పార్టీ కోసం మనం అహర్నిశలూ కష్టపడాలి. సమాజంలోను, ప్రభుత్వంలోను మనకు గౌరవం దక్కుతోందంటే అందుకు కారణం మన పార్టీ అని గుర్తుంచుకోవాలి. టీడీపీకి బూత్ అనేది గుండెలాంటిది. 2019 ఎన్నికల దగ్గర నుంచి బూత్ లెవల్‌లో మన పనితీరు ఎలా ఉందో చూడాలి. వేవ్ వచ్చినా కొన్ని కారణాల వల్ల కొన్ని బూత్‌ల్లో గెలవట్లేదు. దానికి కారణాలు అన్వేషించాల్సిన అవసరం ఉందని' అన్నారు.



# భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ

- 2027 డిసెంబరు నాటికి అందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు
- 14 విశిష్ట భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకం
- రికార్డుల ట్యాంపరింగ్‌కు ప్రయత్నిస్తే జైలుకే
- తాడేపల్లి వద్ద హెలిప్యాడ్ కోసం ప్రైవేటు భూమిని 22(ఎ)లో పెట్టారు
- కర్నూలు జిల్లా కలుగట్లలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సభలో సీఎం చంద్రబాబు

2

ఆంధ్రప్రదేశ్‌ను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2027 డిసెంబరు నాటికి సర్వే పూర్తి చేసి రాష్ట్రంలో రైతులు, భూముల యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో శుక్రవారం 'మీ భూమి-మీ హక్కు' కింద రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.

## 'క్వాంటం వ్యాలీ'కి పునాదిరాయి

టెక్నాలజీ లేకుండా ఈ ఆధునిక ప్రపంచాన్ని ఊహించడం కష్టం. సాంకేతికత ప్రతి మనిషికీ ఏదో ఒక రకంగా సాయం చేస్తోంది. ఈ మధ్యకాలంలో కొత్త కొత్త టెక్నాలజీలు ఉద్భవిస్తున్నాయి. ఒకదానికి అలవాటు పడేలోపే మరో కొత్త సాంకేతికత పురుడు పోసుకుంటోంది. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) హవా కొనసాగుతోంది. ఈ తరుణంలో ప్రతి రంగంలోనూ ఏఐను ప్రవేశపెట్టాలని పరుగులు పెడుతోంది మానవ సమాజం. అదే సమయంలో దీన్ని తలదన్నే మరో టెక్నాలజీ ఆవిష్కరణ కోసం అడుగులు పడుతున్నాయి. ప్రపంచ క్వాంటం టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడుతోంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.




## నెయ్యి కల్తీ చేసి క్షమించరాని తప్పిదం చేశారు

12

- టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం



## మహా పాపం గత పాలకులదే



- టీటీడీ లడ్డూ కల్తీ వెనుక ఉన్నది వైసీపీనే
- భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు
- తప్పు ఒప్పుకోకపోగా సమర్థించుకుంటున్నారు
- లోతైన విచారణ లేకుండానే టెండర్లు కట్టబెట్టారు
- వ్యవస్థలను నిర్వీర్యం చేశారు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

6

తిరుమల నెయ్యి కల్తీ కేసులో

## కర్త, కర్మ, క్రియ జగన్ రెడ్డే



- కాసుల కక్కుర్తితో కలియుగ దైవం ప్రతిష్ఠ దెబ్బతీశారు
- తిరుమల నెయ్యి కల్తీని వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు
- చేయాల్సిన అన్నీ చేసి అరాచకాలు అన్నీ చేసి జగన్ నంగనాచిలా మాట్లాడుతున్నాడు
- జగన్ ఎన్ని డ్రామాలాడినా చట్టం నుంచి తప్పించుకోలేడు
- మంత్రి కొల్లు రవీంద్ర

8

కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదాన్ని

## అపవిత్రం చేసిన మోసగాళ్లు



- తిరుమల ప్రసాదంలో పామాయిల్, జంతు కొవ్వు సాక్ష్యాలు
- వైవీ పీఏ చేతిలో 254 కోట్ల స్కామ్ రహస్యాలు
- కోవిడ్ నుంచి లడ్డూవరకు అంతా కల్తీ
- భక్తుల విశ్వాసంతో ఆడిన వైసీపీ
- పాలు లేని కంపెనీలకు నెయ్యి కాంట్రాక్టులు
- అయోధ్యకి కూడా కల్తీ ప్రసాదం!
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

9

## నెయ్యిలో కల్తీ లేదని తాడేపల్లి ల్యాబ్ చెప్పిందా జగన్

- ఎమ్మెల్యే కూన రవికుమార్



8

## రాయలసీమకు ఏం చేశారో చెప్పుకోలేని స్థితిలో వైసీపీ నేతలు

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు



9



# భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ

- 2027 డిసెంబరు నాటికి అందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు
- 14 విశిష్ట భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకం
- రికార్డుల ట్యాంపరింగ్‌కు ప్రయత్నిస్తే జైలుకే
- తాడేపల్లి వద్ద హెలిపాడ్ కోసం ప్రైవేటు భూమిని 22(ఎ)లో పెట్టారు
- కర్నూలు జిల్లా కలుగట్లలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సభలో సీఎం చంద్రబాబునాయుడు

కలుగట్ల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2027 డిసెంబరు నాటికి సర్వే పూర్తిచేసి రాష్ట్రంలో రైతులు, భూముల యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన 'మీ భూమి–మీ హక్కు' కింద పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సభలో ఆయన పాల్గొన్నారు. భవిష్యత్తులో ఎవరూ ట్యాంపరింగ్ చేయకుండా, ఒక్క పైసా అవినీతికి తావు లేకుండా రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎవరైనా ట్యాంపరింగ్‌కు ప్రయత్నిస్తే నేరుగా జైలుకే వెళతారని, అవసరమైతే పీడీ యాక్టు కింద కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

'మీ భూమికి భద్రత కల్పించడం నాకు ఆనందాన్నిస్తోంది. భూమి ఆస్తి ఒక్కటే కాదు. అది మన జీవనాధారం. కుటుంబానికి భద్రత. భవిష్యత్‌కు నమ్మకం. కూటమి ప్రభుత్వం భూమి–నీరు–సాగుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వివాదాలు లేని భూములు, పుష్కలంగా ప్రతి ఎకరాకు నీరు, లాభాలు తెచ్చిపెట్టేలా సాగును ప్రోత్సహించడమే లక్ష్యాలుగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడమే నా జీవితాశయం. కర్నూలు జిల్లాలో పశ్చిమ తాలూకాకు నీరందిస్తే రాష్ట్రమంతటా నీరు ఇచ్చినట్టే. వారసత్వంగా వచ్చిన ఆస్తిపై వేరే వారి ఫొటోలు వేయడమేంటని గత ఎన్నికల్లో నేను ప్రశ్నించాను. గత పాలకులు తప్పుడు విధానాలతో ప్రజలను బానిసలు చేయాలని కుట్ర చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తెచ్చారు. ప్రజల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై వారి ఫొటోలు, పేర్లు ముద్రించుకున్నారు. వాళ్లు అడిగిన భూములు ఇవ్వకపోతే 22(ఎ)లో పెట్టారు. కక్ష తీర్చుకోవడానికి అన్ని ఆయుధాలు ఉపయోగించారు. ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు పులివెందుల నుంచి మనుషులను తెచ్చుకున్నారు. రీ సర్వే పేరుతో రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం శాడిజం కాదా? లక్షల ఎకరాల ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములుగా మార్చేశారు. రికార్డులు తారుమారు చేశారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలిపాడ్ కోసం..70 ఏళ్లుగా పక్కా డాక్యుమెంట్లు ఉన్న భూమిని ఒక వ్యక్తి దగ్గర బలవంతంగా తీసుకుని ప్రభుత్వ భూమిగా మార్చేశారు. ఇదేమని అడిగితే 22 (ఎ)లో పెట్టి వివాదం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వద్ద నుంచి వస్తున్న ఫిర్యాదుల్లో 80శాతం పైగా అర్జీలు రెవెన్యూపరమైనవే వస్తున్నాయి. రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించి ఏమీ తెలీనట్టు గత ఐదేళ్లు బ్రహ్మాండంగా పాలన చేసినట్టు మాట్లాడుతున్నారు. మీరు సమర్థవంతంగా పని చేస్తే ఇన్ని సమస్యలు ఎలా వచ్చాయి? నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాను. నా జీవితంలో ఇలాంటి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదని" సీఎం చంద్రబాబు అన్నారు.

## పైసా అవినీతి లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ

"అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. భవిష్యత్ లో ఎవరూ ప్రజల భూమిపై కన్ను వేయకుండా భద్రత కల్పిస్తున్నాం. ప్రతీ పాస్ పుస్తకానికి ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్, యూనిక్ నెంబర్ ఉంటుంది. ఎవరైనా సరే ఈ క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను వెంటనే తెలుసుకోవచ్చు. మీ పాసు పుస్తకంలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను మీ ఫోన్ ద్వారా స్కాన్ చేస్తే అందులో వచ్చే మ్యాప్ మిమ్మల్ని నేరుగా మీ పొలం వద్దకు తీసుకెళుతుంది. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ లాంటి పటిష్ట వ్యవస్థను తెస్తున్నాం. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. మీ రికార్డులన్నీ మీ అనుమతితోనే చేస్తున్నాం. ముందుగా డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్‌బుక్ జారీ చేసి అందులో వ్యక్తిగత వివరాలు, భూమి వివరాలు సరిగ్గా ఉన్నాయో, లేవో భూ యజమానులు నిర్ధారించుకునే అవకాశం ఇచ్చాం. వఖ్జ ధృవీకరణ తప్పనిసరిగా తీసుకుంటున్నాం. దీంతో తప్పులు దొర్లేందుకు వీలుపడదు. పైసా అవినీతి లేకుండా పట్టాదారు పుస్తకాలు ఇస్తున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో ముందుగా పంపిణీ చేపట్టాం. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ వఖ్జ కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మందికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కలుగట్ల గ్రామంలో 1,178 కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసుకుంటున్నాం. ఇప్పటివరకూ 37 లక్షల 40 వేల పట్టా దారు పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయి. ఇందులో 19లక్షలు ఇప్పటికే పంపిణీ చేయగా.. 18 లక్షల 40వేలు ఏప్రిల్‌లోగా పంపిణీ చేస్తాం. ఇది కాకుండా 9,500 గ్రామాల్లో సర్వే చేయాలి. అవి చేస్తే 60 లక్షల మందికి కొత్తగా పాస్ పుస్తకాలు ఇచ్చే అవకాశం వస్తుంది. 2027 డిసెంబర్ నాటికి ప్రతి ఒక్కరికీ పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జాయింట్ ఎల్పీఎంల విషయంలో వివాదాలు పరిష్కరించుకోవాలని" ముఖ్యమంత్రి సూచించారు.

## సీమలో ప్రాజెక్టులు టీడీపీ ఘనతే

"రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల ఘనత టీడీపీదే. హంద్రీనీవా, గాలేరు–నగరి, తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి ఆనాడు తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం. తెలుగుగంగ సీమను సస్యశ్యామలం చేయడంతో పాటు చెన్నై దాహార్తి తీరుస్తోంది. నదుల అనుసంధానం చేసి సీమను సస్యశ్యామలం చేస్తాము. అనంతపురం జిల్లాలో నీటి సంరక్షణకు మేము తీసుకున్న చర్యలతో ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నాం. దేశంలో ఎక్కువ పండ్లు పండేది రాయలసీమలోనే. రాష్ట్రంలో 400 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తి అయితే అందులో 220 లక్షల మెట్రిక్ టన్నులు సీమ నుంచే వస్తున్నాయి. రాబోయే రోజుల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో 8సార్లు చార్జీలు పెంచారు. రూ.32వేల కోట్ల మేర విద్యుత్ భారాన్ని మోపారు. రూ.1.20 లక్షల కోట్ల అప్పు చేశారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచబోదని హామీ ఇస్తున్నాను. నేనూ రాయలసీమలోనే పుట్టాను. ఎన్టీఆర్ కూడా సీమ ముద్దుబిడ్డే. మూడేళ్లలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు పూర్తి చేసే బాధ్యత నాది. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులు పెడుతున్నాం. సీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయని" చంద్రబాబు తెలిపారు.

## సాగునీటి రంగానికి తొలి ప్రాధాన్యం

"2014–19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు పోలవరం ప్రాజెక్టు పాలిట శనిలా దాపురించారు. అసమర్థత, నిర్లక్ష్యంతో రూ.440 కోట్లు విలువైన డయాఫ్రాంవాల్ దెబ్బతింది. దీనికోసం రూ.వెయ్యి కోట్లు అదనంగా ఖర్చయ్యింది. సమయం కూడా వృథా అయ్యింది. 2027లో పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు గోదావరి నీరిచ్చి, శ్రీశైలం నీటిని సీమకు మళ్లించాం. పదేళ్లుగా సీమలో కరువు లేకపోవటానికి మా దూరదృష్టే కారణం. నీరుంది కాబట్టే 'కియ'లాంటి పరిశ్రమలు వచ్చాయి. మచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులు ఉంచుకుని రాయలసీమ లిఫ్ట్ పేరుతో నాటకాలు ఆడారు. కర్నూలు జిల్లాకు నీరిచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రాజోలిబండ, గురు రాఘవేంద్ర, వేదవతి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. తుంగభద్ర డ్యామ్ నుంచి వచ్చే నీటిని కర్నూలు జిల్లా ఉపయోగించుకుంటే నీటి సమస్య చాలా వరకు తీరుతుంది. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇదొస్తే రెండు వేల మంది చేనేతలకు ఉపాధి లభిస్తుంది. గాజులదిన్నెనూ పూర్తి చేస్తాం. రూ.138 కోట్లతో ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా రైల్వే లైన్లపై దృష్టి పెడతాం. సీమలో 120 ప్రాజెక్టులకు అనుమతి ఇస్తే గత పాలకులు అన్నిటినీ రద్దు చేశారు' అని బాబు చెప్పారు.

## శ్రీవారి లడ్డూ తయారీలో రసాయనాలు

"అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో రసాయనాలతో తయారుచేసిన నెయ్యిని వాడారు. నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు ఇచ్చిన నివేదికతో మేం మాట్లాడుతుంటే.. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని చెప్పుకుంటున్నారు. రసాయనాలు కలిసినట్టు నివేదికలో ఉందని వాళ్ల బాబాయ్ కూడా మాట్లాడుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీటీడీ నుంచే ప్రక్షాళన మొదలుపెట్టాం. గత పాలకుల హయాంలో తయారుచేసిన లడ్డూకి ఇప్పటి లడ్డూ ప్రసాదానికి నాణ్యతలో ఎంతో వ్యత్యాసం ఉంది. శ్రీశైలంలోనూ రసాయనాలు వాడి ప్రసాదం కల్తీ చేశారు. తప్పు చేసి నన్ను క్షమాపణ చెప్పమంటున్నారు. పరామర్శల పేరుతో గుంటూరు వెళ్లేందుకు ఆరు గంటలు రోడ్డు బ్లాక్ చేసి మరే వాహనాలు వెళ్లకుండా ఇబ్బందిపెట్టారు. గతంలో కాన్వాయ్ కింద సింగయ్య అనే వ్యక్తిని తొక్కించి చంపారు. బంగారుపాళ్యంలో మామిడికాయలను కింద పడేసి బల ప్రదర్శనకు దిగారు. బలప్రదర్శన ఎన్నికల సమయంలో చేయాలి. ఇలాంటి వారిని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు. ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోను. శాంతిభద్రతల నిర్వహణలో కఠినంగా ఉంటాను. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయటంతో పాటు ప్రతిరైతునూ ఆదుకుంటాం. ఉల్లికి రేటు లేకపోతే హెక్టారుకు రూ.50వేలు చొప్పున చెల్లించాం. మామిడి, కోకో, పొగాకు లాంటి పంటలకూ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. సభలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# చల్లగుండాలి బాబూ

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించారు. 'మీ భూమి-మీ హక్కు' కింద రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. వాటిని అందుకున్న రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. చల్లగుండాలి బాబూ అంటూ నిండు మనసుతో దీవించారు. అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సీఎం ఆసక్తిగా తిలకించి నిర్వాహకులను ప్రశంసించారు. కొందరికి బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను అందజేశారు.













## కల్తీ మద్యానికి, కల్తీ నెయ్యికి, బాబాయి హత్యకు

# టీం 11 బ్రాండ్ అంబాసిడర్

## నేడు క్లీన్ చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం

- దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి
- దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచేశారు
- విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
- దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25శాతం ఏపీకే వస్తున్నాయి
- బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం
- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బూత్ మేనేజ్‌మెంట్ వర్క్ షాప్‌లో దిశానిర్దేశం



మంగళగిరి (చైతన్యరథం): గ్రామ స్థాయి నుంచే కాదు బూత్‌స్థాయి నుంచీ పార్టీని పునర్నిర్మించుకోవాలనే లక్ష్యంతో మందుకెళ్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 'బూత్‌స్థాయిలో బలంగా ఉంటేనే టీడీపీ బలంగా ఉంటుంది. సీనియర్లను, జూనియర్లను సమానంగా గౌరవిస్తా. పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా.. మనం పనిచేసిన రోజే పార్టీ బలోపేతం అవుతుంది. టీడీపీకి కోటి మంది సభ్యులు ఉన్నారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పనిచేసేవారిని గుర్తిస్తాం. బూత్ స్థాయి నుంచి సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటే పార్టీబాగుంటుంది అనేందుకు మంగళగిరి, గాజువాక నియోజకవర్గాలు ఓ ఉదాహరణ. ఓ అనుభవంతో నేను మీముందున్నా. 1985తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరలేదు. ఛాలెంజ్‌గా తీసుకున్నా. కానీ 2019లో 5,300 ఓట్ల తేడాతో నేను ఓడిపోయాను. ఆ రోజు నాకు బాధ కలిగింది. ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఓడిపోయిన చోటనే కష్టపడి పనిచేసి టీడీపీ జెండా ఎగురేయాలని సంకల్పించా. కార్యకర్తలతో సమావేశం పెట్టుకున్నాం. బూత్‌ల వారీగా సమీక్ష చేశాం. బూత్ లెవల్ నుంచి పార్టీని ఎలా బలోపేతం చేయాలని మేమంతా చర్చించాం. ఆచర్చ తర్వాత మేం అనుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా నాలుగేళ్లు అమలు చేశాము' అని లోకేష్ చెప్పారు.

### బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

చాలా మంది రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయాలని సూచించారు. అయితే నేనుసంస్థాగత నిర్మాణాన్ని నమ్ముకున్నాను. అది బలంగా ఉంటే విజయం సాధిస్తామని గట్టిగా నమ్మాను. గెలిచి చూపిస్తానని ఆనాడే చెప్పా. ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకు 903 మంది సీనియర్ నాయకులను నియమించి కార్యాచరణ ఇచ్చాము. మీరంతా బూత్‌లకు వెళ్లి పరిస్థితులను తెలుసుకోవాలి. కనీసం బూత్‌కు ఒక్కరోజు కేటాయించాలి. అక్కడ జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలి. ఆబూత్‌లో పార్టీని ఎలా బలోపేతం చేయాలో చర్చించి పార్టీకి నివేదించాలి. గతం మాదిరిగా కాకుండా పార్టీకి ఏ ఫీడ్‌బ్యాక్ ఇచ్చినా సీరియస్‌గా తీసుకుంటున్నాం. అందువల్లే వర్క్‌షాప్ ఏర్పాటు చేశాము. మీ రాజకీయ భవిష్యత్తు ఈ బూత్‌తోనే ముడిపడి ఉంది. కష్టపడి పనిచేయాలి. ఐదేళ్లు కష్టపడి ఫలితాలు చూపించారు. అందుకే ఇక్కడున్న వారికి పార్టీ నేరుగా పదవులు ఇచ్చింది. రాబోయే రోజుల్లో బూత్ పెర్ఫార్మెన్స్‌తోనే బేరీజు వేస్తాం. ఇది మీ బాధ్యత. నాయకులతో సమన్వయం చేసుకోవాలి' అని పిలుపునిచ్చారు.

### పసుపు జెండా కోసం ప్రాణాలను త్యాగం చేసిన కార్యకర్తలు టీడీపీ సొంతం

దేశంలో ఎన్నో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ సంస్థాగత నిర్మాణంలో టీడీపీ ఉన్నంత బలంగా మరే పార్టీ లేదు. నమ్ముకున్న పసుపు జెండా కోసం ప్రాణాలనే త్యాగం చేసిన కార్యకర్తలు ఒక్క టీడీపీకే సొంతం. ఏ పార్టీకి లేని కార్యకర్తలు మనకి ఉన్నారు. అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్యలే నాకు స్ఫూర్తి. అందరం కష్టపడి పని చేద్దాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. రూ.2కే కిలో బియ్యం, రైతులకు రూ.50కే హార్స్‌పవర్ విద్యుత్, జనతా వస్త్రాల పంపిణీ... వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు.

### టీం 11 కల్తీ మద్యానికి, కల్తీ నెయ్యికి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లు

తెలుగు జాతి గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటున్నారంటే దానికి కారణం చంద్రబాబే. ఆనాడు సైబరాబాద్ నిర్మిస్తే చాలా మంది ఎగతాళి చేశారు. నేడు కోట్లాది మందికి ఐటీ అన్నం పెట్టింది. మన రాష్ట్రంలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? టీం 11 కల్తీ మద్యానికి, కల్తీ నెయ్యికి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లు. కల్తీ నెయ్యిలో క్లీన్ చిట్ వచ్చిందని ఆ జట్టు కెప్టెన్ చెప్తున్నాడు. ఆ మహానుభావుడు ఏం చదివాడో నాకు అర్థం కాలేదు. చార్జిషీట్ ఇంగ్లీష్‌లో ఉంది. అసలు ఆయనకు ఇంగ్లీష్ వచ్చా? దేవుడుని అడ్డంపెట్టుకుని రూ.250 కోట్లు దోచేశారు. అంత భారీ అవినీతికి పాల్పడి కూడా నేడు క్లీన్‌చిట్ వచ్చిందని చెప్తున్నారు. టీం 11 దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. 2019లో బాబాయి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని దుష్ప్రచారం చేశారు. అది గుండెపోటు కాదు.. గొడ్డలిపోటు అని తర్వాత తెలిసింది. వారే చంపి చంద్రబాబు గారిపై నెపం వేశారు. వివేకానందరెడ్డిని అవినాష్‌రెడ్డి చంపాడని జగన్‌రెడ్డికి తెలుసు. అయినా దుష్ప్రచారం చేశారు. వైసీపీ దుష్ప్రచారాన్ని సరైన సమయంలో తిప్పికొట్టకపోవడంతో నష్టపోయాం.

### దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో ఏపీకి 25శాతం వస్తున్నాయి

సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకు రావాల్సిన అవసరం ఉంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్నాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, దీపం పథకాలు అమలు చేస్తున్నాం. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాం. 150 రోజుల్లోనే 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 6వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించాం. వీటన్నిటినీ ప్రజలకు తెలియజెప్పాలి. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో ఏపీకి 25శాతం వస్తున్నాయి. అహర్నిశలూ కష్టపడుతున్నాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా వారంలో ఒక రోజు పార్టీ కేంద్ర కార్యాలయానికి కేటాయించాం. కార్యకర్తలను కలుస్తున్నాం. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. ప్రతి రోజు ఒక మంత్రి వస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేస్తున్నారు.

### విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ సర్కారుది

ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో సాగుతున్నాం. విశాఖ ఉక్కును కాపాడాం. ఈ రోజు విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ సర్కారుదే. ఈ అంశంలో వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. అమరావతి, పోలవరం పనులు కొనసాగుతున్నాయి. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తాం. ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటున్నాం.

### అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం

అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిసా రాష్ట్రాలు ఇందుకు ఉదాహరణ. 2019 నుంచి 2024 వరకు మనం ఎంతో నష్టపోయాం. పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేశారు. తగ్గేదే లేదంటూ మనం ముందుకెళ్లాం. అందరం కష్టపడి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకున్నాం. చిన్నచిన్న సమస్యలున్నా మనం అనుకున్న దానికోసం పోరాడాలి, నాయకులతో చర్చించాలి. పార్టీ నేతలు అలకవీడాలి. అలిగితే నష్టపోయేది మనం, మన పార్టీ, మన రాష్ట్రం. కూటమిలో విడాకులు ఉండవు. మిస్ ఫైర్‌లు ఉండవు, క్రాస్ ఫైర్‌లు ఉండవు. సమస్యలు ఏవైనా ఉంటే మూడు పార్టీలు కూర్చుని చర్చించుకుంటాయి. ఈ పద్ధతిని గ్రామస్థాయి వరకు పాటించాలి. కనీసం 15 ఏళ్లు కలిసికట్టుగా ముందుకు వెళ్తేనే అభివృద్ధి సాధ్యమని పవనన్న చెప్పారు. మన మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తోంది. అందరూ అప్రమత్తంగా ఉండాలి' మంత్రి లోకేష్ కోరారు.

సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.







# వినయ విధేయ విద్యార్థి నారా లోకేష్





- మాజీ మంత్రి గౌతు శ్యాంసుందరశివాజీతో రాజకీయ పాఠాలు చెప్పించుకున్నారు
- రాజకీయాలు, విలువలు, పార్టీ బలోపేతం, మంత్రిత్వ శాఖలపై చర్చ
- శివాజీని సాదరంగా ఆహ్వానించి కలిసి భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకున్న లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): నేర్చుకోవడంలో నిత్య విద్యార్థి, పెద్దలను గౌరవించడాన్ని బాధ్యతగా ఆచరించే యువకుడు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. తన తండ్రితో పాటు సమానంగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న తనయుడు, నాలుగు దశాబ్దాలకు పైగా టీడీపీకి సేవలు అందించిన సీనియర్ నేత, మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర శివాజీ. తన ప్రత్యేక ఆహ్వానం మేరకు శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన శివాజీకి లోకేష్ ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో ప్రస్తుత రాజకీయాలు, ఆ నాటి రాజకీయాలు, నైతిక విలువలు, పార్టీ బలోపేతం, నాడు పనిచేసిన శాఖలపై మాట్లాడారు. అనంతరం శివాజీతో కలిసి భోజనం చేశారు. ఆయన అలనాటి ముచ్చట్లు చెప్తుంటే లోకేష్ ఎంతో ఆసక్తిగా విన్నారు. పెద్దలను గౌరవించడం తల్లిదండ్రుల ద్వారా చిన్ననాటి నుంచే అలవర్చుకున్న లోకేష్... సీనియర్ల నుంచి సలహాలు తీసుకోవడంలోను, తెలియని విషయాలను నేర్చుకోవడంలోనూ నిత్య విద్యార్థే అని శివాజీతో భేటీ వల్ల మరోసారి రుజువైంది.

## కార్యకర్తలతో కలిసిమెలిసి...















చిత్తూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్

చిత్తూరు (చైతన్యరథం): చిత్తూరులోని ఎమ్మెల్యే గురజాల జగన్మోహనరావు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సత్వర పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## నెయ్యి కల్తీ జరగడం వాస్తవమే కదా!

- మరి వైసీపీ నేతలు ఎందుకు వితండవాదం చేస్తున్నారు
- గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



అమరావతి (చైతన్యరథం): తిరుమల లడ్డూ వ్యవహారంలో నెయ్యి కల్తీ జరగడం వాస్తవమేనని వైసీపీలోని కొందరు పెద్దలు అంగీకరించారు. అయితే ఇంకొందరు కోట్లు ఖర్చు పెట్టి విష ప్రచారం మొదలు పెట్టారని గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నెయ్యి కల్తీపై సిట్ నివేదిక ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తు న్నాయి. ఇంకా మరి కొన్ని వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. అన్ని రిపోర్టులను వక్రీకరించి రోజూ ప్రెస్‌మీట్‌లు పెట్టడానికి వైసీపీ నేతలకు సిగ్గుగా లేదా అని ఎద్దేవా చేశారు. తప్పు చేసి దొరికిపోయిన వారంతా ఇప్పుడు నీతులు ఎందుకు మాట్లాడుతు న్నారో అన్నారు. జగన్‌కు దేవుడి ప్రసాదం అంటేనే ఇష్టం ఉండదు. ప్రజల మనోభావాలను లెక్కచేయడు. వైసీపీ హయాంలో నాయకులు, అధికారులు కల్తీ నెయ్యి సరఫరా చేస్తే టీటీడీ పాలకమండలి సభ్యులు ఏం చేశారన్నారు. నెయ్యి కల్తీ జరగడం వాస్తవమేనని భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలే ఒప్పుకున్నారన్నారు. కల్తీ నెయ్యి అంశాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, దోషులను కఠినంగా శిక్షించాలని మంత్రి సంధ్యారాణి డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం

## కేంద్రమంత్రితో కలిసి 'క్వాంటం వ్యాలీ'కి నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

అమరావతి (చైతన్యరథం): భారతదేశ భవిష్యత్ సాంకేతిక రంగాన్ని మలుపుతిప్పే చారిత్రక ఘట్టానికి అమరావతి వేదికగా నిలవనుంది. ప్రపంచ క్వాంటం టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడుతోంది. దీని ద్వారా దేశంలో క్వాంటం విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి దక్కనుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనికోసం ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. ముఖ్యమంత్రి మధ్యాహ్నం 2.45 గంటలకు క్యాంప్ ఆఫీస్ నుంచి బయల్దేరి మూడు గంటలకు ఉద్దండరాయునిపాలెం చేరుకుంటారు. సాయంత్రం ఆరు గంటల వరకు జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు.

### రాష్ట్రానికి, దేశానికి మైలురాయి

అమరావతిలో రూపుదిద్దుకుంటున్న క్వాంటం వ్యాలీ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా




నిలవనుంది. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడంలో ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్స్, క్వాంటం సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, ఉత్పత్తి, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటం హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టారు. క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టం విస్తరణ, లక్షలాది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సాధ్యం కావాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు.

### సామాన్యుడికి ఎంతో ఉపయోగం

క్వాంటం టెక్నాలజీతో సామాన్యుడి జీవితంలో మార్పు వస్తుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కావడం, వ్యాధుల నిర్ధారణ మెరుగుపడడం, వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితత్వంతో ఉండడం, బ్యాంకింగ్-డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందనున్నాయి. ఆగస్టు నాటికి క్వాంటం వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరుకల్లా క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సిలికాన్ వ్యాలీ ఐటీ విప్లవానికి నాయకత్వం వహించినట్లే. అమరావతి క్వాంటం వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలుస్తుంది. భవిష్యత్‌లో అమరావతి క్వాంటం కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారుతుంది.

---

# మహా పాపం గత పాలకులదే

- టీటీడీ లడ్డూ కల్తీ వెనుక ఉన్నది వైసీపీనే
- భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు
- తప్పు ఒప్పుకోకపోగా సమర్థించుకుంటున్నారు
- లోతైన విచారణ లేకుండానే టెండర్లు కట్టబెట్టారు
- వ్యవస్థలను నిర్వీర్యం చేశారు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

టెక్కలి (చైతన్యరథం): 'తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం వెనుక గత పాలకుల పాపాలు అన్నీ దాగి ఉన్నాయని, వాటి నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు. ఆ రోజు వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారు. అప్పటి టీటీడీ చైర్మన్ హోదాలో వైవీ సుబ్బారెడ్డి సోయి లేకుండానే సంతకాలు చేశారా?' అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి కల్తీకి మార్గం చూపారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "భక్తుల విశ్వాసాలనూ, ఆర్యోగాన్నీ దెబ్బ తీసిన ఘటనకు జవాబుదారీ ఎవరు? ఆ రోజు లోతైన విచారణ లేకుండానే కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారు. చుక్క పాలు లేకుండా మొత్తం రసాయనాలతో నెయ్యి తయారుచేసే కంపెనీలు వైసీపీ దృష్టిలో స్టార్టప్ కంపెనీలా ? ఆ రోజు కల్తీ నిజమే అని 2022 ఎన్సీఆర్టీఐ రిపోర్టు ఇచ్చింది. కానీ వైసీపీ ప్రభుత్వం ఆ నివేదికను సైతం తొక్కిపెట్టిందని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదిక వెల్లడిస్తోంది. ఆ రోజు టీటీడీ ఖరారు చేసిన టెండర్లకు సంబంధించి అనేక సడలింపులు ఇచ్చారు. వాటి ప్రకారం చూస్తే, పరిశీలిస్తే కండిషన్ నెం.18 ప్రకారం కనీసం పాడి పరిశ్రమ



అనుభవాన్ని మూడు సంవత్సరాల నుంచి ఒక సంవత్సరానికి కుదించారు. కండిషన్ నెం.19 ప్రకారం ఒక రోజుకు తప్పనిసరిగా నాలుగు లక్షల లీటర్ల పాల సేకరణ అవసరం లేదు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలు, అనుమతులు కూడా అవసరం లేదు. కండిషన్ నెం.20 ప్రకారం ఎనిమిది టన్నుల నెయ్యి ఒక్క ఏడాదిలోనే ఉత్పత్తి చేసి ఉండాలన్న నిబంధనకు సడలింపు ఇచ్చారు. దీనికి కూడా ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతులు అవసరం లేదు. కండిషన్ నెం.21 ప్రకారం నెయ్యి ఉత్పత్తి చేసేవారు. పాలను ప్రముఖ డెయిరీల నుంచే కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు' అన్నారు.

"ఆ డెయిరీలకు రోజుకు ఎనిమిది టన్నుల ఆవు పాలు అందుబాటులో ఉంటే చాలు. ఆ డెయిరీని ఒక్క ఏడాది నుంచి నిర్వహిస్తూంటే చాలు. కండిషన్ నెం.72 ప్రకారం.. టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. ఈ సడలింపులే అర్హత లేని మోసపూరిత నెయ్యి సరఫరాదారులకు కల్తీకి సంబంధించి రాచమార్గం చూపించింది. (ఆధారం: సీబీఐ-సిట్ ఛార్జిషీట్, జనవరి 2026). 2020లో ఎటువంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా టెండర్ కండిషన్లు మార్చారని సిట్ తేల్చింది. టెండర్ కండిషన్లు మార్చి అర్హత లేని కంపెనీలకు నెయ్యి సరఫరా బాధ్యతలు అప్పగించింది. వైసీపీ హయాంలో పైన పేర్కొన్న విషయాలు (తమకు అనుగుణంగా మార్చిన నిబంధనలు) చూస్తే ఆ రోజు ఏం జరిగిందన్నది స్పష్టం అవుతోంది. "

"ఆవు నెయ్యి బదులు మోనోగ్లిజరైడ్ బీటా కెరటీన్, ఎసిటిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయన పదార్థాలు ఉపయోగించి మహాపాపానికి ఒడిగట్టారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో అరవై లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20కోట్లకు పైగా శ్రీవారి లడ్డూలు తయారు చేసి మహాపాపానికి పాల్పడిన వైనం అత్యంత బాధాకరం. బ్రిటిష్ వాళ్లు కూడా కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి జోలికి పోలేదు. కానీ వైసీపీ హయాంలో ఘోర అపచారాలు జరిగాయి. స్వ ప్రయోజనార్థం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారు. ఈ మొత్తం కుంభకోణంలో స్వామివారి నిధులు రూ.235 కోట్లను దుర్వినియోగం చేశారు. వీటిన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే ఆ రోజు వైసీపీ పాపాల చిట్టా ఏమి టన్నది వెల్లడవుతుంది. నిజానిజాల నిర్ధారణ తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు" మంత్రి అచ్చెన్న హెచ్చరించారు.

---

## నిబద్ధతే శ్రీరామరక్ష

*వీల్ చైర్‌లో చిరునవ్వు చిందిస్తూ కనిపిస్తున్న ఈ తెలుగు మహిళది పల్నాడు జిల్లా నరసరావుపేట. పార్టీయే శ్రీరామరక్ష అంటూ కాలికి గాయమైనా బాధను దిగమింగుకుని కార్యశాలకు హాజరైంది. పార్టీ పట్ల ఆమెకున్న నిబద్ధత ముందు ఆ గాయం చిన్నబోయింది. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వర్క్ షాప్‌నకు హాజరైన ఈ మహిళ ఉదయం ప్రమాదవశాత్తు కింద పడిపోయింది. మోకాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రికి వెళ్లింది. వెంటనే కట్టు కట్టించుకుని వర్క్ షాప్‌నకు హాజరై పార్టీ పట్ల తనకున్న విధేయతను చాటింది.*



---

## మున్సిపల్ శాఖ మంత్రిని కలిసిన 'నరెడ్కో' ప్రతినిధులు

అమరావతి (చైతన్యరథం): నరెడ్కో చైర్మన్ చక్రధర్‌రావు, ఇతర ప్రతినిధులు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను కలిశారు. ఈ నెల 13,14 తేదీల్లో ఢిల్లీలో జరిగే నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కాంక్లేవ్‌కు రావాలని ఆహ్వానించారు. అమరావతిలో పెండింగ్‌లో వున్న లే-అవుట్‌లకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. ఇటీవల విడుదలైన జీవో నెం.273లో స్వల్ప మార్పులు చేయాలని కోరారు.



# సమష్టి కృషితో 2027 గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలి

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల సన్నద్ధతపై తొలి ప్రాథమిక సమీక్ష
- కుంభమేళా తరహాలో 'టెంట్ సిటీలు', 'హోమ్ స్టే'ల ఏర్పాటుకు ప్రాధాన్యం
- ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలం ఒకటే అని భక్తులకు అవగాహన కల్పించాలని నిర్ణయం
- రూ.97 కోట్లతో 'అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు' పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడి




రాజమహేంద్రవరం (చైతన్యరథం): సమష్టి కృషితో 2027 జూన్ 26న ప్రారంభమై 12 రోజుల పాటు కొనసాగి జులై 7న ముగిసే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రాథమిక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ... జనవరి 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీకి అనుసంధానంగా ఈ రోజు జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పుష్కరాల నిర్వహణలో పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని, త్వరలోనే జిల్లా అధికారులతో పాటు హెచ్ వోడీలను కూడా భాగస్వామ్యం చేస్తూ పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. పుష్కరాలపై సమగ్ర పర్యవేక్షణ తప్పనిసరన్నారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక టెంపుల్ సర్క్యూట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నవ జనార్ధన పారిజాతం (వైష్ణవ ఆలయాలు), ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలను అనుసంధానిస్తూ పర్యాటక ప్యాకేజీలు రూపొందిస్తామన్నారు. పాపికొండలు పర్యాటకాన్ని కూడా ఇందులో భాగం చేస్తామన్నారు.

కోట్లాది మంది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కుంభమేళా తరహాలో అత్యున్నత ప్రమాణాలతో 'టెంట్ సిటీలు' ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'హోమ్ స్టే' పాలసీని ప్రోత్సహిస్తున్నామని, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లోని మండువా లోగిళ్లకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

గోదావరి పరివాహక ప్రాంతంలో ఎక్కడ స్నానం చేసినా పుణ్యఫలం లభిస్తుందని, ఒకే ఘాట్ వద్ద రద్దీ పెరగకుండా ప్రముఖ ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు.

కేంద్ర ప్రభుత్వ సాస్కి స్కీమ్ కింద రూ.97 కోట్లతో చేపట్టిన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు పనులను పుష్కరాల నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇందులో భాగంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి, హేవలాక్ వంతెన ఆధునికీకరణ, బ్రిడ్జిలంక వద్ద వాటర్ స్పోర్ట్స్, కడియంలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్, నిడదవోలులోని కోట సత్తెమ్మ ఆలయ అభివృద్ధి, శెట్టిపేట వద్ద బోట్ షికారు పనులు వేగవంతం చేస్తామన్నారు. రహదారుల కనెక్టివిటీ పెంపు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు రూ.1,000 కోట్లకు పైగా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎస్పీ నరసింహ కిషోర్‌కు తగిన సూచనలు చేస్తూ పార్కింగ్ స్థలాల ఎంపికపై దృష్టి సారించాలన్నారు.

సమావేశంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, రాజమహేంద్రవరం ఇన్చార్జి ఆర్డీవో కె.భాస్కర్‌రెడ్డి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగన్ పరామర్శ యాత్ర ఇద్దరి బలి



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నారు. మొన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. ఇప్పుడు జోగి రమేష్‌ని పరామర్శించేందుకు శుక్రవారం విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నానికి చేరుకున్నారు. అయితే ఉదయం నుంచీ జగన్ కోసం ఎదురుచూస్తూ ఓ కార్యకర్త, బైక్ స్టంట్ చేస్తూ మరో అభిమాని ప్రాణాలు కోల్పోయారు. తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన జగన్.. నాలుగు గంటలైనా ఇబ్రహీంపట్నం చేరలేదు. ఉదయం నుంచీ జగన్ కోసం పడిగాపులు కాసిన వైసీపీ కార్యకర్త రాంబాబు పల్స్ డౌన్ కావడంతో ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద పడిపోయారు. వెంటనే గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్‌కు తరలించగా చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్ అనే యువకుడు బైక్‌పై స్టంట్ చేస్తూ రోడ్డుపై బారికేడ్‌ను గుద్దుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. భార్గవ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు.

కాగా గతేడాది జూన్‌లోనూ ఇలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటుచేసుకుంది. సత్తెనపల్లిలో పర్యటించిన జగన్ కారు కిందపడి సింగయ్య అనే వైసీపీ కార్యకర్త మృతి చెందాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ పర్యటనకు వచ్చిన ప్రతిసారీ భారీగా జనాన్ని సమీకరించి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. మరోవైపు ట్రాఫిక్, పోలీసు ఆంక్షలు విస్మరిస్తూ శాంతి భద్రతల సమస్యలు తెస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.

## కోడికి, గుడ్డుకి తేడా తెలియకుండానే మంత్రి పదవి వెలగబెట్టావు

- తిరుమల లడ్డూ అంశంపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు
- వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం



విజయవాడ (చైతన్యరథం): కోడికి, గుడ్డుకి తేడా తెలియకుండానే మంత్రి పదవి వెలగబెట్టావు అని గుడివాడ అమర్నాథ్ అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఉల్లి గడ్డకు, ఆలుగడ్డకు తేడా తెలియకుండా సీఎం పదవి వెలగబెట్టిన మీ నాయకుడికి తిరుమల లడ్డూ అంశంపై మాట్లాడే అర్హత లేదన్నారు. సిట్ నివేదికలో స్పష్టంగా నిజం బయటపడినా కూడా తిరుమల లడ్డూ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయంగా వాడుకోవడం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతల తీరుపై ఆయన మండిపడ్డారు. భక్తుల విశ్వాసాలతో చెలగాటం ఆడిన ఘనత వైసీపీదేనని ఆరోపించారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

తిరుమల లడ్డూ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే వైసీపీ లక్ష్యమని విమర్శించారు. నాస్తికుడినని గతంలో ప్రకటించుకున్న నాగబాబు మాటలను వక్రీకరించి రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు. సనాతన ధర్మాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం వైసీపీ నైజమన్నారు. కాపులంటే చంద్రబాబునాయుడుకు కక్ష ఉందన్న ఆరోపణలు పూర్తిగా అబద్ధాలని మంత్రి స్పష్టం చేశారు. అంబటిపై హత్యాయత్నం అంటూ తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

నేరుగా కోర్టుల్లో నిలబడే ధైర్యం లేక మీడియా ముందు డ్రామాలు చేస్తూ రాజకీయాలు చేయడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ఇంకా వారికి అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. మతం, కులం, భక్తిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడమే వైసీపీ నైజమని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తిరుమల లడ్డూ వంటి పవిత్ర అంశాన్ని రాజకీయంగా వాడుకోవడాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు.

## కల్తీ నెయ్యిపై వైసీపీ నేతలు వితండవాదం చేస్తున్నారు

### 'శాప్' చైర్మన్ రవినాయుడు

తిరుపతి (చైతన్యరథం): కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసీపీ నేతలు కోట్లు ఖర్చు పెట్టి విష ప్రచారం మొదలు పెట్టారని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. శుక్రవారం ఆయన తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. సిట్ నివేదికలో 80శాతం వాస్తవాలు ఇప్పటికే



వెలుగులోకి వచ్చాయని, మరో 20శాతం వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. ఎన్‌డీడీబీ రిపోర్టును వైసీపీ నేతలు వక్రీకరించడం కరెక్ట్ కాదన్నారు. తప్పుచేసి దొరికిపోయి ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారన్నారు. జగన్‌కు శ్రీవారి ప్రసాదం అంటే ఇష్టం లేదన్నారు. వైసీపీ హయాంలో అధికారులు కల్తీ నెయ్యి సరఫరా చేస్తే టీటీడీ పాలకమండలి సభ్యులు ఏం చేశారన్నారు. టీడీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పెద్ద నటుడు, కళాకారుడు అని ఎద్దేవా చేశారు. కల్తీ నెయ్యి వాస్తవమని భూమన, వైవి సుబ్బారెడ్డిలే ఒప్పుకున్నారన్నారు. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని విచారణకు కమిటీ వేసిందన్నారు. వైసీపీ నేతలకు హిందువులంటే ఇష్టం లేదని, కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తోందన్నారు. భూమన ప్రతిరోజూ ఎందుకు ప్రెస్ మీట్లు పెడుతున్నారని ప్రశ్నించారు. శ్రీవారి భక్తుడిగా తాను బాధపడుతున్నానన్నారు. కల్తీ నెయ్యికి కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని రవినాయుడు స్పష్టం చేశారు.

## తిరుమల నెయ్యి కల్తీ కేసులో

# కర్త, కర్మ, క్రియ జగన్ రెడ్డే

- కాసుల కక్కుర్తితో కలియుగ దైవం ప్రతిష్ఠ దెబ్బతీశారు
- తిరుమల నెయ్యి కల్తీని వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారు
- చేయాల్సిన అరాచకాలు అన్నీ చేసి జగన్ నంగనాచిలా మాట్లాడుతున్నాడు
- జగన్ ఎన్ని డ్రామాలాడినా చట్టం నుంచి తప్పించుకోలేడు
- మంత్రి కొల్లు రవీంద్ర




మంగళగిరం (చైతన్యరథం): 'తిరుమల తిరుపతి దేవస్థానం మహా ప్రసాదం అపవిత్రమైంది... గత ఐదేళ్లు సరఫరా చేసిన నెయ్యిలో అసలు నెయ్యే లేదని టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నారు. సీబీఐ చార్జ్‌షీట్‌లో కొంతమంది అధికారుల పాత్ర బట్టబయలైంది. అసలు పాలే లేకుండా నెయ్యిని సృష్టించినటువంటి ఘనుడు జగన్‌రెడ్డి' అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డికి స్వామి వారిపై నమ్మకం లేదు, డిక్లరేషన్ ఇవ్వరు. చివరికి సామాన్య ప్రజలకు ఇచ్చే ప్రసాదాన్ని కూడా కల్తీ చేసినందుకు సిగ్గుపడాల్సింది పోయి అడ్డగోలుగా వాగుతున్నాడు. పవిత్రమైన టువంటి రామమందిర నిర్మాణ సమయంలో సాక్షాత్తు ప్రధానమంత్రికి కల్తీ లడ్డూలనే ఇచ్చాడు.

చేయాల్సిన అరాచకాలు, దుర్మార్గాలు చేసి శాలువాలు కప్పండి అంటున్నాడు. ఆ దేవదేవుడి నెయ్యిని కల్తీ చేసినందుకు మీకు శాలువాలు కప్పాలా? సన్మానాలు చేయాలా? రాష్ట్రంలో అనేక దేవాలయాల్లో ఇలాంటి అపవిత్ర కార్యక్రమాలు చేశారనే అనుమానాలున్నాయి. వైవీ సుబ్బారెడ్డి చెప్పిన దానికి వైసీపీ నేతలు ఏం సమాధానం చెప్తారు? చేసిన పాపాలన్నీ చేసి నివేదికలు బయటకు వచ్చిన తర్వాత చైర్మన్ పీఏ పేరు ఛార్జ్‌షీట్ లో పేర్కొన్నారు. సుబ్బారెడ్డి పీఏ కిలోకు 25శాతం కమిషన్ అడిగారని. దాని నిమిత్తం డబ్బులు అకౌంట్‌లో జమ అయినట్లు నిర్ధారించారు. కల్తీ నెయ్యిలో సుమారు 250 కోట్ల స్కామ్ జరిగింది. ఈ కేసులో నిజానిజాలు బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కమిటీ కూడా ఏర్పాటు చేసింది. తప్పు చేసిన ప్రతి ఒక్కరిపై కూడా సీబీఐ సహకారంతో కేసులు నమోదు చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

నెయ్యి కలర్ కోసం, నెయ్యి స్వరూపం తీసుకురావడం కోసం కెమికల్స్ వాడారని నిర్ధారణ అయ్యింది. చివరికి బాత్రూం క్లీనింగ్ లోవాడే కెమికల్స్ వినియోగించినట్లు తేలడం అత్యంత దుర్మార్గం. స్వచ్ఛమైన ఆవు నెయ్యితో అందించాల్సినటువంటి ప్రసాదాన్ని ఇంత దారుణంగా కల్తీ చేయడానికి సిగ్గు అనిపించడం లేదా? గతంలో ఏడుకొండలు అవసరమా అని చెప్పినటువంటి వ్యక్తులు ఏమయ్యారో చూసాం. ఇవాళ పవిత్రమైనటువంటి ఈ లడ్డూని అపవిత్రం చేసినటువంటి వ్యక్తులను ఏం చేయాలో స్వామివారు చూసుకుంటారు.

గత ఐదేళ్లలో 60 లక్షల కిలోల నెయ్యిని కల్తీ చేసి 20 కోట్ల లడ్డూలు తయారు చేశారు. డబ్బుల కోసం, సంపాదన కోసం ఇంత నీచమైనటువంటి కార్యక్రమాలు అవసరమా? రామతీర్థంలో రాముల వారి తల తీసేశారు. అంతర్వేది రథాన్ని తగలబెట్టారు. అమ్మవారి సింహాలు ఎత్తుకెళ్లిపోయారు. దాదాపు 200 దేవాలయాలపై దాడులు చేయించారు. అప్పుడేం చర్యలూ తీసుకోలేదు. గత ఐదేళ్లలో జరిగిన ప్రతి దుర్మార్గాన్నీ వెలికి తీస్తాం. తప్పు చేసిన ప్రతి ఒక్కరిపైనా చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# నెయ్యిలో కల్తీ లేదని తాడేపల్లి ల్యాబ్ చెప్పిందా జగన్

**- ఎమ్మెల్యే కూన రవికుమార్**

అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న యాత్రలపై ఎమ్మెల్యే కూన రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ బయటకు వస్తున్నాడంటేనే ప్రజలు, ముఖ్యంగా తల్లులు భయపడే పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. శుక్రవారం మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ చేసే యాత్రలు ప్రజల కోసం కాదని, గంజాయి స్మగ్లర్లు, కల్తీ మద్యం అమ్మేవారు, భూకబ్జాదారుల కోసమని మండిపడ్డారు. జనాదరణ లేని తన యాత్రలకు ఏఐ టెక్నాలజీతో కలర్ కొట్టి, పార్టీ బతికే ఉందని భ్రమ కలిగించడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. మొన్న అంబటి ఇంటికి వెళ్లడానికి 30 నిమిషాల ప్రయాణానికి ఏడు గంటలు ప్రయాణం చేశాడు. ఈ రోజు కల్తీ నేత జోగి రమేష్‌ను పరామర్శించడానికి 15 నిమిషాల ప్రయాణానికి 10 గంటలు సమయం తీసుకుంటూ... డ్రామాలు ఆడుతూ ప్రజలను ఇబ్బందిపెడుతున్నారని విమర్శించారు. నాడు జగన్ నాటిన కొడాలి నాని, జోగి రమేష్, అంబటి రాంబాబు, వల్లభనేని వంశీ, రోజా వంటి విషపు మొక్కలే నేడు వృక్షాలుగా మారి వైసీపీని 151 సీట్ల నుంచి 11 సీట్లకు తొక్కేశాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఆ విషపు వృక్షాల కొమ్మలను కత్తిరించుకోకపోతే జగన్ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. యువతకు మందు, గంజాయి ఇచ్చి రోడ్లపై ఫీట్లు చేయిస్తూ, వారి ప్రాణాలతో జగన్ ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజు మీ రాజకీయ ప్రచారం కోసం సింగయ్యను కారు కింద నలిపి చంపేశారు. ఈరోజు మీరు చేస్తున్న ఈ పరామర్శ డ్రామా యాత్రలో మరో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వరుస మరణాలకు పరోక్షంగా మీరే కారణం. కేవలం మీ రాజకీయ ఉనికిని చాటుకోవడానికి, కిరాయి మనుషులతో చేస్తున్న ఈ ప్రదర్శనల వల్ల అమాయకులు బలి అవుతున్నారు. చనిపోయిన ఆ యువకుల కుటుంబాలకు మీరు ఏం సమాధానం చెప్తారు? రాజకీయ లబ్ధి కోసం యువకులను రెచ్చగొట్టి, వారి చావుకు కారణమవుతున్న మీ తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. అధికారం కోసం ఎంతమందిని బలి తీసుకుంటారు? పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను మందలించాల్సింది పోయి... జగన్ వారికి వత్తాసు పలకడం సిగ్గుచేటు. కల్తీ అసలు జరగలేదని మీకు ఎవరు చెప్పారు? తాడేపల్లి ప్యాలెస్‌లో మీరే రిపోర్టులు రాసుకున్నారా? లేక హైదరాబాద్ కేంద్రంగా నడిచే మీ సాక్షి పేపర్‌లో మీరే వార్తలు అచ్చేసుకుని.. అదే నిజమని నమ్ముతున్నారా? బయట అధికారిక ల్యాబ్ నివేదికలు కల్తీ జరిగిందని నెత్తీనోరూ మొత్తుకుంటుంటే, మీరు మాత్రం సాక్షి పేపరే మాకు వేదం అన్నట్లుగా అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ప్రజలేమీ అమాయకులు కాదు, మీ ప్యాలెస్ రిపోర్టులకు, అసలైన ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టులకు ఉన్న తేడా వారికి బాగా తెలుసు.

'నీకు హిందూ దేవుళ్లన్నా నమ్మకం లేదు, ఆ దేవుడి ప్రసాదమన్నా గౌరవం లేదు. గతంలో ఆలయానికి వెళ్ళినప్పుడు తీర్థం ఇస్తే.. అది కూడా తీసుకోకుండా పక్కన పడేసిన నువ్వు, ఈరోజు మా ప్రసాదాల గురించి మాట్లాడుతుంటే "దెయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉంది. మా నమ్మకాలను కాపాడకపోయినా పర్వాలేదు కానీ, ఇలా అవమానించడం మాత్రం సహించలేం. నాడు అధికారంలో ఉన్నప్పుడు నీ భార్యకు భయపడి, కేవలం ప్రజలను నమ్మించడానికి తిరుమల వెళ్లినట్లు 'సెట్' వేసి, మొక్కుబడిగా పూజలు చేశావు తప్ప నీ మనసులో భక్తి లేదు. అప్పట్లో నువ్వు చేసినవన్నీ కేవలం రాజకీయాల కోసమే తప్ప దేవుడి మీద ప్రేమతో కాదని అందరికీ తెలుసు. తిరుమల వెళ్లినప్పుడు డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడుతున్నారు? తన సతీమణితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని ఎందుకు పాటించలేదు? అని ప్రశ్నించారు. లడ్డు కల్తీ జరగలేదని జగన్ బుకాయిస్తున్నారు.. కానీ సిట్, సీబీఐ నివేదికలోని పేజీ నంబర్ 35లో కల్తీ జరిగిందని చాలా స్పష్టంగా ఉందని వెల్లడించారు. టీటీడీ టెండర్ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకుని, అనుభవం లేని కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చి మహాపాపానికి ఒడిగట్టారని విమర్శించారు. నెయ్యి సరఫరా చేసే కంపెనీకి కనీసం 3 ఏళ్ల పాడి పరిశ్రమ అనుభవం



ఉండాలనే నిబంధనను, కేవలం ఒక్క ఏడాదికి ఎందుకు తగ్గించారు? ఈ మార్పు ఎవరి కోసం చేశారు? మీ అనుకూల వ్యక్తులకు కాంట్రాక్టులు కట్టబెట్టడానికే కదా ఈ పని చేసింది? రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే కనీస నిబంధనను ఎందుకు ఎత్తేశారు? అలాగే ఆహార భద్రతకు అత్యంత కీలకమైన FSSAI నిబంధనలు కూడా అవసరం లేదని ఎందుకు నిర్ణయించారు? అంటే పాలు లేకపోయినా, నాణ్యత లేకపోయినా పర్వాలేదు, మీ జేబులు నిండితే చాలు అన్నట్లుగా వ్యవహరించారు. ఇంతటి పవిత్రమైన ఆలయంలో నిబంధనలను ఇంత దారుణంగా సడలించడం వెనుక ఉన్న అసలు కారణం ఏంటి? నిబంధనలు మార్చి కల్తీ నెయ్యికి దారులు వేసింది వైబీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి మీరు కాదా అని ప్రశ్నించారు. పాల సేకరణ, FSSAI నిబంధనలను ఎందుకు సడలించారో జగన్, వైవీ సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు అలిపిరిలో చంద్రబాబునాయుడుకి దేవుడు పునర్జన్మ ఇచ్చింది... నేడు తిరుమలలో జరుగుతున్న ఇటువంటి ఘోరాలను బయటపెట్టడానికే అని ఆయన స్పష్టం చేశారు.

టీటీడీలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారం కేవలం పొరపాటు కాదు... అది జగన్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేసిన రూ.252 కోట్ల భారీ కుంభకోణం అని విమర్శించారు. నెయ్యి సరఫరా చేసే కంపెనీలకు ఉండాల్సిన అర్హతలను వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా మార్చేసింది. ఏడాదికి 8 టన్నుల నెయ్యి ఉత్పత్తి చేయాలనే నిబంధనను, టర్నోవర్ పరిమితిని రూ.250 కోట్ల నుండి రూ.150 కోట్లకు ఎందుకు తగ్గించారు? ఎటువంటి అధ్యయనం లేకుండా, శాస్త్రీయత లేకుండా ఈ మార్పులు చేయమని మీకు అధికారం ఎవరు ఇచ్చారు? ఇదంతా అర్హత లేని కంపెనీలకు రెడ్ కార్పెట్ వేయడానికే కదా! కేవలం మీ అవినీతి కోసం 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని తెప్పించి, రెండు కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తుల నమ్మకాన్ని వమ్ము చేశారు. చివరకు అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి కూడా ఇదే కల్తీ లడ్డూలను పంపించి మీ కల్తీ మాఫియాను దేశమంతా విస్తరించారు. 2022లో వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడే CFTRI/NCRTI నివేదికలు వచ్చాయి. నెయ్యిలో కల్తీ ఉందని, రసాయనాలు ఉన్నాయని ఆ నివేదికలు మొత్తుకున్నా, మీ దోపిడీకి అడ్డం పడతాయని వాటిని ఎందుకు తొక్కిపెట్టారు? సిట్ నివేదికలోని 35వ పేజీలో కల్తీ నిజమని స్పష్టంగా ఉన్నా, ఇంకా అబద్ధాలు ఆడటానికి మీకు సిగ్గు అనిపించడం లేదా? కేంద్ర ప్రభుత్వం స్టార్టప్ కంపెనీలకు అవకాశం ఇవ్వమంటే.. చుక్క పాలు లేకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేసేవాళ్లు మీకు స్టార్టప్ కంపెనీల్లా కనిపిస్తున్నారా? కల్తీ మద్యం, గంజాయి స్మగ్లింగ్ చేసే వాళ్లే మీకు స్టార్టప్ కంపెనీలా? మీ నేర మనస్తత్వానికి ఇవేవీ తప్పులుగా అనిపించడం లేదా జగన్ మోహన్ రెడ్డి? అంబటి, అమర్నాథ్ వంటి వారు కులాలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. పవన్‌కళ్యాణ్ కుటుంబాన్ని అవమానించినప్పుడు మీ కుల పిచ్చి ఏమైంది? కాపు రిజర్వేషన్, కార్పొరేషన్ నిధులను రద్దు చేసినప్పుడు మీరు ఎందుకు ప్రశ్నించలేదు? ఎదురుదాడి చేయడం మానేసి, చేసిన తప్పులను ఒప్పుకోండి. హిందూ సమాజాన్ని మనస్ఫూర్తిగా క్షమాపణ కోరండి. హిందువుల మనోభావాలతో ఆడుకుంటున్న జగన్‌కు, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జగన్... మీ నేర మనస్తత్వం వల్ల రాష్ట్రం ఇప్పటికే చాలా నష్టపోయింది. ఇప్పటికైనా అబద్ధాలు మాని, వాస్తవాలను ఒప్పుకోండి. లేదంటే మీ ప్రజలు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తారు.

## కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదాన్ని

# అపవిత్రం చేసిన మోసగాళ్లు

**- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల జగన్ మోహన్‌రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక పీడకల అని, అడుగడుగునా కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (RRB) లా జగన్ 'కల్తీ రిక్రూట్‌మెంట్ బోర్డు' (KRB) అనే వ్యవస్థను స్థాపించి దానికి ఆయనే అధ్యక్షుడిగా వ్యవహరించారని ఆమె ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'కొవిడ్ సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న జనాభాకు కల్తీ మందులు సరఫరా చేయడంతో మొదలై.. కల్తీ లిక్కర్, చివరకు సామాన్య ఇసుకలో సముద్రపు ఇసుక కలిపి విక్రయించే స్థాయికి జగన్ పాలన దిగజారిపోయింది. చివరకు విద్యా వ్యవస్థను, పరీక్ష విధానాలను కూడా కల్తీ చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారు. ఆ మనిషే ఒక కల్తీ, ఆయన పాలనే ఒక కల్తీ అని మండిపడ్డారు. కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ అయిన తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిని కల్తీ చేయడం ద్వారా జగన్ ప్రభుత్వం మహా పాపానికి ఒడిగట్టింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ జరగలేదని బుకాయిస్తున్న వైసీపీ నాయకులకు ఆమె నాలుగు కీలక నివేదికలను సవాల్‌గా విసిరారు. 2022లోనే వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు నెయ్యిలో పామాయిల్ కల్తీ జరిగిందని CFTRI (మైసూర్) రిపోర్ట్ స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ల్యాబ్ చీఎన్‌డీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు తేలింది. ప్రసాదానికి వాడిన పదార్థం నెయ్యి కాదు, రసాయనాల ముద్దని NDRI రిపోర్ట్ నిర్ధారించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ (SIT) కూడా కల్తీని ధ్రువీకరించింది. ఇంత ఘోరం జరిగినా వైసీపీ నేతలు ఎక్కడా క్షమాపణలు చెప్పకపోగా, ఎదురుదాడి చేయడం సిగ్గుచేటన్నారు. జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పింది అంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, అసలు కల్తీ జరగలేదని నిరూపించడానికి వైసీపీ దగ్గర ఒక్కటంటే ఒక్క అథంటిక్ రిపోర్ట్ ఉందా? అని ఆమె ప్రశ్నించారు. తాడేపల్లిలో తయారయ్యే 'సాక్షి' పేపర్లో వచ్చే రాతలే రిపోర్టులు అనుకుని మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కల్తీ జరిగిందని నిర్ధారిస్తూ మా దగ్గర CFTRI, చీఎన్‌డీ, NDRI మరియు సిట్ (SIT) ఇచ్చిన నాలుగు అధికారిక నివేదికలు ఉన్నాయి.

హిందూ ధర్మంలో తిరుమల ప్రసాదానికి ఉన్న పవిత్రత జగన్ మోహన్‌రెడ్డి గారికి తెలియదు. భక్తులు లడ్డూ ప్రసాదాన్ని కళ్లకు అద్దుకుని, అత్యంత భక్తితో ఇంటికి తీసుకెళ్లి పూజ గదిలో పెడతారు. అటువంటి పవిత్రమైన ప్రసాదంలో బాత్‌రూమ్ క్లీనర్లకు వాడే లబ్సా (LABSA) వంటి కెమికల్స్‌ను, పామాయిల్‌ను, జంతువుల కొవ్వును కలిపి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా? వైసీపీ హయాంలో వాడిన నెయ్యిలో 60 లక్షల కిలోల పామాయిల్, ఎసిటిక్ యాసిడ్, ఫుడ్ గ్రేడ్ కెమికల్స్ ఉన్నట్లు తేలింది. 254 కోట్ల స్కామ్ వెనుక వైవీ సుబ్బారెడ్డి పీఏ హస్తం ఉందని, 4.50 కోట్ల ట్రాన్సాక్షన్స్ జరిగాయని సిట్ నివేదికలు చెబుతుంటే సమాధానం చెప్పకుండా మైండ్ గేమ్స్ ఆడుతున్నారు. బాబాయ్ హత్య కేసులో ఏ రకంగా అయితే ప్రజల మైండ్ మార్చ దానికి ప్రయత్నించారో, ఇప్పుడు సిట్ రిపోర్ట్ రాకముందే "జంతు కొవ్వు లేదు" అంటూ వైసీపీ రాక్షస మూక ప్రచారం మొదలుపెట్టింది. కానీ ప్రజలు మీకంటే తెలివైన వారు, మీ అబద్ధాలను నమ్మే పరిస్థితిలో లేరు. వెంకటేశ్వర స్వామిని నమ్ముకున్న సీఎం చంద్రబాబు నాయుడు ద్వారానే ఈ మహాపాపం బయటపడాలని ఆ దేవుడే అనుకున్నారేమో. అందుకే ఇన్నాళ్లకు ఈ నిజాలు వెలుగులోకి వచ్చాయి. అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపడం సనాతన ధర్మానికి జరిగిన ఘోరమైన అపచారం. ఈ మహాపాపానికి ఒడిగట్టిన వారిని ప్రజలు మనుషులుగా చూసే పరిస్థితి లేదు. తప్పు చేసిన వారు బయటకు వచ్చి పశ్చాత్తాపం ప్రకటించాల్సింది పోయి, తిరిగి సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌పై నిందలు వేయడం సిగ్గుచేటు. ఇటువంటి వారిని రాజకీయాల నుంచి శాశ్వతంగా దూరం పెట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది.

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కొనుగోలు ప్రక్రియలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన భారీ కుంభకోణాన్ని ఆధారాలతో సహా ఎండగట్టారు. కేవలం తమ జేబులు నింపుకోవడానికి టెండర్ నిబంధనలను ఎలా తుంగలో తొక్కారో ఆమె వివరించారు. నెయ్యి రావాలంటే పాలు ఉండాలి. కానీ వైసీపీ హయాంలో అసలు పాలతో సంబంధం లేని కంపెనీలకు టెండర్లు ఇచ్చారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు ఉండాలనే నిబంధనను తొలగించారు. 3 ఏళ్ల అనుభవం ఉండాలనే కండిషన్‌ను కేవలం ఒకే



ఏడాదికి తగ్గించారు. టర్నోవర్ పరిమితిని రూ.250 కోట్ల నుండి రూ.150 కోట్లకు తగ్గించడమే కాకుండా, చివరకు FSSAI సర్టిఫికేషన్ ఉండాలనే నిబంధనను కూడా పక్కన పెట్టారు. ఇదంతా ఎవరిని మోసం చేయడానికి? ఎవరి జేబులు నింపడానికి? అని ఆమె ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడైనా పాలు ఉంటేనే నెయ్యి వస్తుంది. కానీ తాడేపల్లిలో కొత్తగా 'పామాయిల్ ఫార్ములా' కనిపెట్టినట్లున్నారు. 2022లో 'బీటా సిస్టోస్టిరోల్' అనే తప్పనిసరి పరీక్షను కూడా ఉద్దేశపూర్వకంగానే సడలించారు. ఈ అక్రమాలకు పాల్పడిన అప్పటి అధికారులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. నిన్నటి వరకు కల్తీ జరగలేదని బుకాయించిన వైవీ సుబ్బారెడ్డి, ఈ రోజు మాట మార్చి "నెయ్యిలో అడల్ట్రేషన్ జరిగింది, పామాయిల్ కలిసింది" అని ఒప్పుకుంటున్నారు. అధికారులు, థర్డ్ పార్టీ వ్యక్తులు చేశారని నిందలు వేస్తున్నారు. పర్చేస్ కమిటీ చైర్మన్‌గా ఉన్న మీ సిగ్నేచర్ లేకుండా ఇవన్నీ ఎలా జరిగాయి? 2022లోనే రిపోర్ట్ వచ్చినా మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి అంటే వైసీపీ నేతలకు ఎందుకంత కోపం? పవిత్రమైన ప్రసాదాన్ని రసాయనాల ముద్దగా మార్చి భక్తుల ప్రాణాలతో, మనోభావాలతో ఆడుకున్నారు. జగన్‌కి హైందవ సంప్రదాయం గురించి తెలియదు కాబట్టే అయోధ్య రామాలయానికి కూడా కల్తీ లడ్డూలు పంపి మహాపచారానికి ఒడిగట్టారు. ఎక్కడైనా కల్తీ వస్తువులు దొరికితే కేసు ఓనర్‌పైనే పెడతారు తప్ప వర్కర్ మీద కాదు. మరి కొన్ని వేల కోట్ల రూపాయల భక్తుల సొమ్ముతో నడిచే టీటీడీలో, పర్చేస్ కమిటీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డికి ఈ కల్తీలో బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. వైవీ సుబ్బారెడ్డే స్వయంగా తన పీఏ చార్జిషీట్‌లో ఉన్నారని, థర్డ్ పార్టీ వ్యక్తులు ఉన్నారని ఒప్పుకుంటున్నారు. మరి ప్రధాన బాధ్యుడు చైర్మన్ కాదా? రూ.254 కోట్ల స్కామ్ రిపోర్టులో స్పష్టంగా కనిపిస్తుంటే సమాధానం చెప్పడం మానేసి వైసీపీ డ్రామాలు ఆడుతోంది.

అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపడం ద్వారా వైసీపీ ప్రభుత్వం మహాపచారానికి ఒడిగట్టింది. గత ఐదేళ్లలో భక్తులు, నేతలు, పారిశ్రామికవేత్తలు తిన్నది ప్రసాదం కాదు.. అది పామాయిల్, రసాయనాలతో తయారు చేసిన రసాయనాల ముద్ద. దీనికి వైసీపీ నేతలు ఎలా సమాధానం చెబుతారు? తమ పాపాలు బయటపడతాయని తెలిసి, ప్రజల మైండ్ డైవర్ట్ చేయడానికి వైసీపీ నేతలు 'పరామర్శ యాత్రల' పేరుతో డ్రామాలు ఆడుతున్నారు. 20 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల పాటు ట్రాఫిక్ జామ్ చేస్తూ సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. అంబులెన్స్‌లు ఆగిపోయి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యత జగన్‌మోహన్‌రెడ్డిదే అని ఆమె స్పష్టం చేశారు. "హోం మంత్రిగా నేను ఒకటే చెబుతున్నా.. మీకు మీటింగ్ పెట్టుకోవాలని ఉంటే పర్మిషన్ తీసుకోండి. 5 వేల మంది కాదు 50 వేల మందితో పెట్టుకోండి, మేమే బందోబస్తు ఇస్తాం. మేమేమీ మీలాగా మైకులు లాక్కోము, హౌస్ అరెస్టులు చేయము. పర్మిషన్ లేకుండా వచ్చి, పోలీసులను తోస్తూ, నోటికొచ్చినట్లు మాట్లాడుతూ తిరిగి పోలీసులనే అడ్డుకుంటున్నారని నిందలు వేయడం సబబు కాదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది, ప్రజలను ఇబ్బందిపెడితే కేసులు తప్పవన్నారు. రాజకీయాల కోసం మేము తప్పుడు ఆధారాలు సృష్టించాల్సిన అవసరం లేదు. దైవద్రోహానికి పాల్పడ్డారు. కాబట్టే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు తగ్గించి తగిన బుద్ధి చెప్పారు. మనం ఐదేళ్ల పాటు ఇలాంటి కల్తీ మనుషులను భరించాం. రాజకీయాలు పక్కన పెడితే, మన మనోభావాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. అబద్ధాలు చెప్పే రాక్షస మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేవుడితో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు, వైసీపీ ఆ దేవుడే తగిన శిక్ష విధిస్తాడన్నారు.

# రాయలసీమకు ఏం చేశామో చెప్పుకోలేని స్థితిలో వైసీపీ నేతలు

**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు**

అమరావతి (చైతన్యరథం): 'రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు పచ్చి అబద్ధాలు... ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే జగన్ మోహన్ రెడ్డి "ఛలో పోతిరెడ్డిపాడు" అనే సరికొత్త రాజకీయ నాటకానికి తెరలేపాడు' అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో విమర్శించారు. రాయలసీమలో ఉనికి కోల్పోయిన వైసీపీ, మళ్లీ తన ఉనికిని చాటుకోవడానికే ఇటువంటి పసలేని యాత్రలు చేస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును ప్రారంభించింది టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు. తెలుగుగంగ ద్వారా సీమ, నెల్లూరుకు సాగునీరు అందించాలనే గొప్ప సంకల్పం టీడీపీది. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వచ్చింది టీడీపీ ప్రభుత్వంలోనే. రాయలసీమకు నీళ్లు అందించింది ఎన్టీఆర్, చంద్రబాబు మాత్రమే. జగన్ తన ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను గాలికొదిలేసి, నేడు "సీమ బిడ్డ" అని చెప్పుకుంటూ యాత్రలు చేయడం సిగ్గుచేటు. చంద్రబాబునాయుడు హయాంలో ఆరున్నరేళ్ల పాలనలో సీమ ప్రాజెక్టులపై రూ.20వేల ఖర్చు చేశాము. హంద్రీనీవాకు రూ. 5,000 కోట్లు వెచ్చించాము. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు రూ.2వేల కోట్లే ఖర్చు పెట్టారు. చంద్రబాబు హయాంలో దాదాపు అన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు సిద్ధం అవుతుంటే.. జగన్ పాలనలో ప్రాజెక్టుల పనులు స్తంభించిపోయాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని 2020లోనే ఎన్జీటీ అడ్డుకుంటే, అప్పట్లో జగన్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయడంలో కూడా విఫలమైంది. డీపీఆర్ సిద్ధం చేయకుండానే పనులు మొదలుపెడతామని చెప్పి కమీషన్ల కోసం ప్రాజెక్టును బలిపెట్టిన చరిత్ర వైసీపీది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హంద్రీనీవా పనులను రికార్డు స్థాయిలో పరుగులు పెట్టించాం. ఈ ఏడాది హంద్రీనీవా ద్వారా 50 టీఎంసీల నీటిని తరలించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది. 'పూర్వోదయ' పథకం ద్వారా రాయలసీమను ప్రపంచానికే ఫల ఉత్పత్తి కేంద్రంగా మార్చడానికి చంద్రబాబునాయుడు పునాదులు వేశారు. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడానికే వైసీపీ నేతలు "ఛలో పోతిరెడ్డిపాడు" డ్రామాకు తెరలేపారని ధ్వజమెత్తారు. జగన్‌మోహన్‌రెడ్డి పంపించిన ఈ "రెడ్డి బృందం" మాటలను నమ్మే స్థితిలో రాయలసీమ ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు. నికర జలాలు ఉన్న తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) పై ఐదేళ్ల పాటు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకూడదని జగన్ ప్రభుత్వం 'చీకటి జీవో' ఇచ్చిందని, అది రాయలసీమకు చేసిన అతిపెద్ద ద్రోహమని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో ముచ్చుమర్రిని, హంద్రీనీవా పనులను గాలికి వదిలేసి, సీమ రైతుల పొట్టగొట్టారని మండిపడ్డారు. రాయలసీమ గడ్డ రుణం తీర్చుకుంటున్న వ్యక్తి చంద్రబాబు మాత్రమేనని కొనియాడారు. నేడు ఆయన ఆధ్వర్యంలో రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా, విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా, పండ్ల తోటల క్షేత్రంగా మారుస్తున్నామని వివరించారు. దీనివల్ల అటు వ్యవసాయానికి, ఇటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు



మెరుగుపడుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హంద్రీనీవా ఆధారంగా వెనుకబడిన రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు మేలుచేసే జీడిపల్లి-భైరవానితిప్ప ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. పరిటాల రవి కలల ప్రాజెక్ట్ అయిన జీడిపల్లి-పేరూరు పనులతో పాటు, మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ దరిద్రాన్ని ఓట్ల రూపంలో మార్చుకోవాలని చూస్తున్న వైసీపీకి ఈ గడ్డపై 'రాజకీయ సమాధి' తప్పదని హెచ్చరించారు. వైసీపీ ముసుగు వేసుకున్న రాయలసీమ ద్రోహుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాయలసీమ కోసం రూ.20వేల కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు సీమ ద్రోహి ఎలా అవుతారు? కేవలం రూ.2 వేల కోట్లతో సీమను ఎండబెట్టిన జగన్ సీమ బిడ్డ ఎలా అవుతారు?" అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు వేసుకున్న తెల్ల చొక్కాల వారి ద్రోహాన్ని దాచలేవని, రాయలసీమ ప్రజలు ఇప్పటికే వారిని తిరస్కరించారని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులారా.. మీ కల్లబొల్లి మాటలు, మొసలి కన్నీళ్లు చూసి మోసపోవడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు. సీమకు అన్యాయం చేసింది మీరు. ఇప్పుడు న్యాయం చేస్తున్నది చంద్రబాబు. వైసీపీ ముసుగు వేసుకున్న రాయలసీమ ద్రోహుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# వెలంపేట మురికివాడ వాసులకు గుడ్ న్యూస్

- **అక్కడ నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పురపాలక శాఖ మంత్రి నారాయణ**
- **గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష**
- **వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్, ఇతర అభివృద్ధి పనుల వేగవంతంపై ఆరా**
- **జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చ**
- **విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై చర్చించిన మంత్రి నారాయణ**



అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నం పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న వెలంపేట మురికివాడ బాధితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటీవలే ఈ మురికివాడలో పర్యటించి అక్కడ నివసిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, తమకు ఇళ్లు కట్టించాలని వారు కోరారు. దీంతో వెలంపేటలో నివసిస్తున్న 177 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మంత్రి నారాయణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఇళ్ల నిర్మాణంలో ఆర్థికపరమైన అంశాల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, ఇతర అధికారులు హాజరయ్యారు.

వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు,సూచనలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున వచ్చిన సూచనలతో మరోసారి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం 15 రోడ్లు నిర్మించాల్సి ఉండగా మొదటి దశలో ఏడు రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో కైలాసగిరి, కంబాలకొండ, జూపార్క్‌లను కలిపి టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయడంపై చర్చించారు. టూరిజం శాఖ అధికారులతో కలిసి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని వీఎంఆర్డీఏ కమిషనర్‌కు సూచించారు. వీఎంఆర్డీఏ పరిధిలో అక్రమ భవనాలు, లే-అవుట్లను క్రమబద్ధీకరించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్ట్ లపైనా మంత్రి చర్చించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

మరోవైపు విశాఖ పూర్ణా మార్కెట్ సమీపంలోని వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు మంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లాన్‌ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంత్రికి వివరించారు. విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై కూడా సమావేశంలో చర్చించారు. విశాఖపట్నం చుట్టుపక్కల పరిశ్రమలకు నీటి సరఫరాకు ఇప్పటికే డీపీఆర్ లు సిద్ధం చేసినట్టు అధికారులు మంత్రికి వివరించారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం కావడంపై జీవీఎంసీ, వీఎంఆర్డీఏ దృష్టి పెట్టాలని సూచించారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వాములవ్వాలి

- **పేదరికం లేని సమాజ నిర్మాణానికి తమ వంతు సేవలందించాలి**
- **నూతన సాంకేతిక విధానంతో పారదర్శకంగా ప్రజలకు దగ్గరవ్వాలి**
- **మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి**



విజయవాడ (చైతన్యరథం): స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శుక్రవారం జిల్లా, మండల, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులకు, అర్బన్ స్వర్ణ వార్డు అధికారులకు రెండు రోజుల పాటు జరిగే అవగాహన సదస్సుకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, స్వర్ణ మండల, స్వర్ణ జిల్లాల ద్వారా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధించడమే లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు సూచన మేరకు 'విజన్ 2047'లో భాగంగా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్'ను సాధించడమే లక్ష్యమన్నారు. జిల్లా, మండల స్థాయి అర్బన్ లెవల్ స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులు అందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. సీఎం తీసుకున్న నిర్ణయం వల్ల గతంలో వేర్వేరు క్యాడర్‌లలో ఉన్న అధికారులందరికీ నేడు ఇప్పుడు పదోన్నతులు లభించాయన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది ప్రతి పౌరునికి సేవలు అందించ డమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

గతంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖల పర్యవేక్షణ వేర్వేరుగా ఉండేదని, అయితే మెరుగైన పర్యవేక్షణ కోసం నేడు వాటిని సమన్వయం చేస్తూ స్వర్ణ గ్రామ సచివాలయాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న సుమారు 20,000 పోస్టులతో కలిపి మొత్తం 1,40,000 మంది సిబ్బంది స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ శాఖలో పనిచేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన ఏ, బి, సి కేటగిరీలుగా సిబ్బందిని విభజించి (రేషనలైజేషన్) సేవలను క్రమబద్ధీకరించినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలను బలోపేతం చేస్తూ 10మంది అదనపు సిబ్బందిని కేటాయించామన్నారు. మండల స్థాయిలో అధికారులకు సహాయంగా ఇద్దరు సపోర్టింగ్ స్టాఫ్ ను నియమించామన్నారు. విశాఖపట్నం వంటి మహానగరాల్లో 18 మంది, ఇతర నగర పంచాయతీలలో జనాభాను బట్టి 4 నుండి 10మంది వరకు సిబ్బందిని కేటాయించినట్లు వివరించారు. క్లస్టర్ ఆధారిత సేవలను అందిస్తూ, సంబంధిత విభాగాలతో (లైన్ డిపార్ట్ మెంట్స్) సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించా ల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి డాక్టర్ గుర్తు చేశారు.

స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ సచివాలయ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ.. జిల్లా, మండల, పట్టణ స్థాయిల్లో 'స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు' శాఖలో పదోన్నతి పొందిన అధికారులందరికీ అభినందనలు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు గౌరవ, వేగవంతమైన సేవలు అందించాలన్నారు. స్వర్ణ గ్రామం/ స్వర్ణ వార్డు కేవలం పేరు మార్పు మాత్రమే కాదని 2047 నాటికి మన దేశం ఒక అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే ప్రక్రియలో భాగంగా ఈ మార్పు జరిగిందన్నారు. ప్రతి గ్రామం, వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాలు (రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీ వ్యవస్థ) కల్పించి, ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. సాంకేతికత వేగంగా మారుతోందని, ప్రభుత్వం ఇప్పటికే చాట్ బాట్లను ఉపయోగించి ఉత్తర్వులు జారీ చేసే స్థాయికి చేరిందని గుర్తు చేశారు. అధికారులు ఈ మార్పులకు అనుగుణంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి, పనులను నిర్ణీత సమయంలో, నిబంధనల ప్రకారం గౌరవంగా పూర్తి చేయాలన్నారు. బయోమెట్రిక్ వంటి పర్యవేక్షణ వ్యవస్థలు అవసరం లేని విధంగా, ప్రతి అధికారి తమ బాధ్యతను గుర్తించి సక్రమంగా పని చేయాలన్నారు. ఒక సామాన్య పౌరుడు ఆఫీసుకి వస్తే మనం ఎలా స్పందించాలో ఆలోచించి, సేవలందించాలని కార్యదర్శి కాటమనేని భాస్కర్ కోరారు.

స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ సచివాలయ శాఖ డైరెక్టర్ ఎం.శివ ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో 'గ్రామ వార్డు సచివాలయ శాఖ'గా ఉన్న పేరును నేడు 'స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు' శాఖగా మార్చామన్నారు. సచివాలయాల పర్యవేక్షణ కోసం మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులతో కూడిన మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.

పనిభారాన్ని క్రమబద్ధీకరించడానికి జనాభా ఆధారంగా కార్యాలయాలను మూడు కేటగిరీలుగా విభజించామన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ సెక్రటరీల పదోన్నతులపై ఉన్న సందిగ్ధతను తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఒక 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' కమిటీని వేశామన్నా రు. రాబోయే రెండు నెలల్లో దీనిపై స్పష్టమైన నిబంధనలు వస్తాయని డైరెక్టర్ ఎం.శివ ప్రసాద్ అన్నారు.

కార్యక్రమంలో ఏడీసీ సీబీ అండ్ హెచ్‌ఆర్ జీవీ సూర్యనారాయణ, ఏడీసీ డీఎస్ ఎస్.గౌతమి, చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ సీహెచ్ చిన్నారావు, ప్రణాళిక శాఖ అధికారి అనంతశంకర్, ఓరియెంటేషన్‌పై ఉద్యోగులకు, అధికారులకు అవగాహన కల్పించారు.

## బీసీల సంక్షేమానికి, మహిళా సాధికారతకు

# కూటమి ప్రభుత్వం పెద్దపీట

- **డి.ముప్పవరంలో రూ.20 లక్షలతో మహిళా సమాఖ్య భవనం ప్రారంభం**
- **నిర్మాణంలో ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన**
- **మహిళలు, బీసీల ఆర్థిక ప్రగతియే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్**



నిడదవోలు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యమి స్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు రూరల్ మండలం డి.ముప్పవరంలో శుక్రవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

తొలుత పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల సమాఖ్య భవనాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించి, డ్వాక్రా మహిళలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల ఉపాధికి, ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. అనంతరం రూ.25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ హాల్ పనులను మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బీసీలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా స్థానిక చెరువును సందర్శించారు. చెరువు పరిస్థితిని గమనించి, దాని ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్

**టీడీపీ హయాంలోనే సీమ అభివృద్ధి**
**వైసీపీ నేతలవన్నీ డ్రామాలే**
**మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ధ్వజం**



నంద్యాల (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం, తిరుమల లడ్డూ కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికే వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి,నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీమ ప్రాజెక్టుల పితామహుడు ఎన్టీఆర్ అని, రాయలసీమ కరువు తీర్చడానికి తెలుగు గంగ, ఎస్ఆర్ బీసీ వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తు చేశారు. 2014-19 మధ్య చంద్రబాబునాయుడు హయాంలో రూ. 12,000 కోట్లు ఖర్చు చేసి జిల్లాలోని అన్ని చెరువులకు నీరు అందించామని, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా 13 పంపులను ప్రారంభించి రైతులకు అండగా నిలిచామని తెలిపారు.

**అనుమతులు లేని ప్రాజెక్టులతో దోపిడీ**

"రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి, కేవలం మట్టి పనుల పేరుతో జగన్ తన అనుచరుల జేబులు నింపుకున్నారని. అనుమతులు లేనందున ఎన్జీటీ జరిమానా వేసినా, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదు?' అని నిలదీశారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు.

తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేయించి రబీ పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదన్నారు. వైసీపీ ఐదేళ్లలో కేవలం రూ.2,000 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ. 8వేల కోట్లు కేటాయించిందన్నారు. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే, అసెంబ్లీకి వచ్చి సీమ అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రులు సవాల్ విసిరారు.

తిరుమల లడ్డూ అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక, దాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఇప్పుడు 'చలో పోతిరెడ్డిపాడు' వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రులు ఎద్దేవా చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదీఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని మంత్రి ఫరూక్ విమర్శించారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైసీపీ నేతలకు లేదని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి మనుగడ ఉండదని వారు స్పష్టం చేశారు.

## శ్రీముఖలింగం శివరాత్రి ఉత్సవాలపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీముఖలింగ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శుక్రవారం ఆయన శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు.

దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఈ నెల 15 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వస్తారని, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని మంత్రి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలి. వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్‌కు స్పష్టం చేశారు.

భద్రతాపరంగా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డికి మంత్రి పలు సూచనలు చేశారు. క్షేత్ర పరిసరాల్లో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

## టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్ర



తిరుమల (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా సీఎంవో ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఉదయం సతీ సమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు.

అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు.

తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌చార్జి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌చార్జి ఈవో బాధ్యతలనూ నిర్వర్తించనున్నారు రవిచంద్ర.

# సోషల్ మీడియా ద్వారా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు విస్తృత ప్రచారం

### సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపు



విజయవాడ (చైతన్యరథం): సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు అందరూ స్వచ్ఛ సేవకులుగా మారి సోషల్ మీడియా ద్వారా స్వచ్ఛాంధ్ర-స్వర్ణ అంధ్ర కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పిలుపు ఇచ్చారు. విజయవాడలోని పార్క్ ఎన్ హోటల్‌లో ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐఎల్ఎస్‌జీ), స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌తో కలిసి శుక్రవారం సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోషల్ మీడియా రాకతో మీడియా రంగంలో విప్లవాత్మక మార్పు వచ్చిందన్నారు. గత మూడు దశాబ్దాలలో మీడియాలో విపరీతమైన మార్పులు వచ్చాయని, ప్రింట్ మీడియా నుంచి ఎలక్ట్రానిక్ మీడియాకు రావడం, 24 గంటలూ వార్తలు చూసే స్థాయికి చేరుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ జర్నలిస్టుగా మారేటటువంటి అవకాశం వచ్చిందని, సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు అందరూ జర్నలిస్టుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.

**వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రతి ఒక్కరికీ సంబంధించినది**

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో స్వచ్ఛందంగా పాల్గొంటూ సహకరిస్తున్న అందరికీ పట్టాభిరామ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణం, స్వచ్ఛత, పారిశుధ్యం వంటి విషయాలను మీరు అర్థం చేసుకుని పది మందికీ తెలియజేయాలని కోరారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ అనేది ప్రతి ఒక్కరికీ సంబంధించినదని చెప్పారు. దీనిపై దృష్టిపెట్టకపోతే భవిష్యత్తులో అత్యంత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. దీని ప్రాధాన్యతను గుర్తించిన విజనరీ లీడర్, మన సీఎం చంద్రబాబు నెలలో 'ఒక రోజు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలకు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో ప్రతిరోజూ 11 వేల టన్నుల చెత్త వస్తోందని, అంత చెత్త దీర్ఘకాలం పేరుకుపోతే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవాలన్నారు. చెత్తను వదిలివేయడం వల్ల ఇప్పటికే 90 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయిందని తెలిపారు. డంపింగ్ యార్డులలో పేరుకుపోయిన చెత్త వల్ల వైరస్ పుట్టుకొస్తుందని హెచ్చరించారు. కరోనా వైరస్ అలా పుట్టుకొచ్చిందేనని తెలిపారు.

**శాస్త్రీయ పద్ధతిలో సాలిడ్ వేస్ట్ ప్రాసెస్**

రాష్ట్రంలో 123 కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన వేస్ట్‌ని బయోమైనింగ్ ద్వారా ప్రాసెసింగ్ చేయడానికి యూనిట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ పద్ధతిలో సాలిడ్‌వేస్ట్ ప్రాసెసింగ్ అనేది మంచి ఆరోగ్యకరమైన పరిణామం అన్నారు. బయోమైనింగ్ ద్వారా జరిగే ప్రాసెసింగ్ అంతా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. మీరు కూడా మీదైన పద్ధతిలో సోషల్ మీడియా ద్వారా ఈ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ఏ రోజు వేస్ట్ ఆ రోజు ప్రాసెసింగ్ అయ్యే విధంగా ప్రాసెసింగ్ సెంటర్లు పెడుతున్నట్లు చెప్పారు. ఇంటి వద్దే తడిచెత్త, పొడి చెత్త వేరు చేయడం వల్ల ప్రాసెసింగ్ తేలిక అవుతుందన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందని, అందుకు మీ సహకారం అవసరం అని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. లెగసీ వేస్ట్ వల్ల ప్రమాదం పొంచి ఉందని, అందువల్ల దానిని ప్రాసెసింగ్ చేయవలసిన అవసరం ఉందన్నారు. డంప్ యార్డులను పార్కులుగా మారుస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను డంప్ యార్డ్ లేని రాష్ట్రంగా రూపొందించడమే తమ లక్ష్యం అని చెప్పారు. తడి చెత్త కంపోస్ట్ కు వెళితే, పొడి చెత్త రీసైక్లింగ్ కి వెళుతుందన్నారు. పేరుకుపోతున్న చెత్త ద్వారా బయో గ్యాస్, ఆర్గానిక్ కంపోస్ట్ వంటి వాటిని తయారు చేస్తున్నట్లు తెలిపారు. కెమికల్ ఫర్టిలైజర్స్‌ని తగ్గించాలని, అందుకు ప్రత్యామ్నాయంగా ఆర్గానిక్ కంపోస్ట్‌ని ఉపయోగించాలన్నారు.

**రీసైక్లింగ్‌కి సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి ఉన్నంత ప్రాధాన్యత**

సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి ఎంత ప్రాధాన్యత ఉందో, రీసైక్లింగ్‌కి అంత ప్రాధాన్యత ఉందని చెప్పారు. రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ పాలసీ ప్రవేశపెట్టడంతో చెత్త కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఆధునిక ఆలోచనలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేస్తే, మనం చెత్తకు డబ్బులు ఇస్తున్నామని చెప్పారు. స్వచ్ఛరథం పేరుతో వేస్టుని కొనుగోలు చేస్తున్నామని, వేస్ట్‌ని తీసుకుని నిత్యావసర వస్తువులు ఇస్తున్నామని వివరించారు. స్వచ్ఛ ఆంధ్రలో చురుగ్గా వంరతాయ ప్రపతిష్ఠ తెలిపారు. ఇన్ఫ్లుయన్సర్లు అడిగిన ప్రశ్నలకు పట్టాభిరామ్ సమాధానాలు చెప్పారు. అనంతరం కంటెంట్ పోస్టర్‌ని పట్టాభిరామ్ విడుదల చేశారు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఇటువంటి సదస్సు మొదటిసారి గుజరాత్‌లో జరిగింది. ఇది రెండవ సదస్సు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు 70 మంది వరకు ఈ సదస్సులో పాల్గొన్నారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర సర్క్యులర్ ఎకానమీపై చేసిన ప్రసంగాన్ని వినిపించారు. కార్యక్రమంలో ఏఐఐఎల్ఎస్‌జీ ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు కో-ఆర్డినేటర్ చలపతిరాజు, ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ రాజేష్, నోడల్ ఆఫీసర్ ఎ.శివన్నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు ఎం.వినయ్‌తేజ్, రిసోర్స్ పర్సన్లు హరీష్, కరుణాకర్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# ల్యాండ్ పూలింగ్‌పై గ్రామాల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నాం

- పురపాలక శాఖ మంత్రి నారాయణ
- మార్చి నెలాఖరు నాటికి ప్రభుత్వ అధికారుల భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తాం
- ప్రభుత్వ భవనాలతో పాటు ప్రైవేటు సంస్థల నిర్మాణాలూ వేగంగా జరుగుతున్నాయి
- అమరావతి ప్రాంతంలో నిర్మాణాల పరిశీలన



అమరావతి (చైతన్యరథం): ల్యాండ్ పూలింగ్‌పై రైతుల సమస్యలు నివృత్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే స్టేషన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ చేస్తున్నామని తెలిపారు. రాజధానిలో పలు నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. రాయపూడిలో నిర్మాణంలో ఉన్న మంత్రుల బంగళాలను ఆయన పరిశీలించి కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. నేలపాడులో నిర్మిస్తున్న జీఏడీ టవర్‌కు అవసరమైన డయాగ్రిడ్ కోసం స్టీల్ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు.

గతంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మొత్తం 16,667 ఎకరాలకు ల్యాండ్ పూలింగ్ చేస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో రైతులంతా ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాజధానిలో నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని, 350 కి.మీ. ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే-అవుట్ రోడ్ల నిర్మాణ పనులు చాలా వేగంగా సాగుతున్నాయన్నారు. రోడ్లతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, సీవరేజి లైన్‌లు, విద్యుత్ లైన్ల వంటి మౌలి క వసతుల కల్పన పనులు కూడా చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కోసం ఇళ్ల నిర్మాణాలు ఓ వైపు జరుగుతుండగా....ప్రయివేట్ సంస్థల కార్యాలయాల నిర్మాణాలు కూడా వేగవంతం అయ్యాయని మంత్రి చెప్పారు.

అమరావతిలో ప్రిన్సిపల్ సెక్రటరీల కోసం 25 బంగళాలు, సెక్రటరీల కోసం 90 బంగళాలు, మంత్రులకు 35 బంగళాలు, జడ్జిలకు 36 బంగళాల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయన్నారు. మరోవైపు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కోసం 288 ఇళ్లు, ఆలిండియా సర్వీస్ అధికారులకు 144 ఇళ్లు, ఎన్జీవోలకు 1968, గెజిటెడ్, గ్రూప్-డి ఉద్యోగుల కోసం 1,440 ఇళ్ల నిర్మాణం జరుగుందన్నారు. మొత్తం 4,026 ఇళ్లకు 3,500 ఇళ్లను వచ్చే మార్చి నెలాఖరునాటికి పూర్తి చేసి ఏప్రిల్‌లో అధికారులకు అందజేస్తామని మంత్రి చెప్పారు.

అమరావతిలో రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఎంత భూమి అవసరం అనే దానిపై సంబంధిత అధికారుల నుంచి ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం రాలేదన్నారు మంత్రి నారాయణ. ఇదే వేగంతో అమరావతి నిర్మాణం పూర్తి చేసి తీరతామని స్పష్టం చేశారు.

## పర్యాటకంతో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగాలు

- పాకాల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి
- పర్యాటకం, పోర్టుతో ప్రకాశం జిల్లా మరింత అభివృద్ధి
- పాకాల బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి

గిద్దలూరు (చైతన్యరథం): పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏపీ టూరిజం, మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పాకాలలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ను శుక్రవారం ఆయన గిద్దలూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో ఇప్పటికే చీరాల, సూర్యలంక బీచ్‌ల తరహాలో పాకాల బీచ్‌ను కూడా అభివృద్ధి చేస్తే వెనుకబడిన ప్రకాశం జిల్లా మరింత ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో టూరిజం రంగం అతిపెద్ద ఉపాధి కల్పించే రంగంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. టూరిజం ద్వారా లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పాకాల బీచ్‌ను ముందుగా స్థానికులే ప్రోత్సహించాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రజలు పాకాల బీచ్ ఫెస్టివల్ జరిగే రెండు రోజులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో ఎంజాయ్ చేయాలని కోరారు. చీరాల, సూర్యలంక బీచ్‌ల పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం సుమారు 1100 రూములు పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా పాకాల బీచ్‌ను కూడా అభివృద్ధి చేసి పర్యాటకులకు అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు స్థానికుల సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. పాకాల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, టూరిజం శాఖ అధికారులు పాల్గొన్నారు.






## బడ్జెట్ సమావేశాలు అర్థవంతంగా జరగాలి

### చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

శ్రీకాకుళం (చైతన్యరథం): ఈ నెల 11 నుంచి జరగబోయే ఏపీ బడ్జెట్ సమావేశాలు అర్థవంతంగా జరగాలని, సామాన్య ప్రజలకు ఉపయోగపడే అంశాలు చర్చ జరిగి, నిర్ణయాలు తీసుకునేలా ఉండాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం టీడీఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్‌ల సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేలు అంతా హాజరు కావాలన్నారు. వచ్చిన వారు సభ జరిగినంత సేపూ హాలులో వుండి సభా గౌరవాన్ని కాపాడాలని కోరారు. ప్రతిపక్ష వైసీపీ సభ్యులు కూడా సభకు హాజరై తమ గౌరవాన్ని కాపాడుకోవాలని, ప్రజా సమస్యలపట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ నెల 14వ తేదీన జనరంజక బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారని తెలిపారు. ప్రభుత్వ విప్‌లు కాల్వ శ్రీనివాసులు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), యార్లగడ్డ వెంట్రావు, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, యనవమల దివ్య, తంగిరాల సౌమ్య, టీడీఎల్పీ సెక్రటరీ కోనేరు సురేష్ పాల్గొన్నారు.

## నెయ్యి కల్తీ చేసి క్షమించరాని తప్పిదం చేశారు

### టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం

అమరావతి (చైతన్యరథం): శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి క్షమించరాని తప్పిదం చేశారని టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ కారకులు తప్పు అంగీకరించి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. "గతంలో శ్రీవారి సన్నిధిలో పనిచేసే కొందరు అక్రమాలకు ఒడిగట్టారు. శ్రీవారి నివేదనలో చెడు పదార్థాలు కలిపి సమర్పించారు. తప్పు జరగలేదనే విధంగా మాట్లాడటం శోచనీయం. తితిదేనే నెయ్యి సేకరించి, పరీక్షలకు వివిధ ప్రాంతాలకు పంపిస్తుంది. నెయ్యి కల్తీ.. జంతు కొవ్వు కలిసినట్టు కూటమి ప్రభుత్వం వచ్చాకే తేలింది. నెయ్యి కల్తీ చేసి క్షమించరాని తప్పిదం చేశారు. ఈ ఘటనపై డీఐజీ స్థాయి అధికారితో విచారణ కమిటీ, సిట్ ఏర్పాటు చేశారు. నిందితులు సుప్రీంకోర్టుకు వెళ్లి ఏ తప్పూ చేయలేదన్నారు. సుప్రీంకోర్టుకు సిట్ ఇచ్చిన నివేదికను అందరూ పరిశీలించాలి. భవిష్యత్తులో తప్పిదాలు జరగకుండా తితిదే ఛైర్మన్, పాలకమండలి చూడాలి. కలుషిత ఆలోచనలతో కొందరు ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించారు. స్వామి వారి డబ్బు రూపాయి పడితే.. పది రూపాయలు వెనక్కి వెళ్తాయి. తిరుమల నుంచి ధనం సేకరించి దుర్మార్గంగా రూ.కోట్లు కొల్లగొట్టారు. దుర్మార్గంగా సంపాదించిన వారు ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందే. ఈ ఘటనను వెనకేసుకొస్తూ సమాజంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీవారిపై నమ్మకం లేదు... డబ్బుపైనే నమ్మకం ఉందని బయటపెట్టాలి. మీరు చేసిన దుర్మార్గాలకు చింతన ప్రకటించాలి. ప్రాయశ్చిత్తంగా అంగప్రదక్షిణ చేస్తారో... శిక్ష అనుభవిస్తారో మీకే వదిలేస్తున్నాం' అని ఎల్వీ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతర కృషి

●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

●ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకుల వినతి



నిమ్మాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు (యూటీఎఫ్) నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని కోరారు. ఈ సందర్భంగా నిమ్మాడలోని ఆయన కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. త్వరలో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తగిన నిధులు కేటాయించాలని వారు కోరారు. అదేవిధంగా వేతన సవరణ కమిటీని వెంటనే నియమించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత బకాయిలను చెల్లించాలని వినతిపత్రంలో వారు స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల నుంచి వినతులు స్వీకరణ**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, మంత్రి సావధానంగా విని సానుకూలంగా స్పందించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. "ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే మా లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

● విశాఖ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శ్రీకారం



మౌలికవసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. లక్ష్మీపార్వతీనగర్, వెర్ని దుర్గానగర్, శివశంకర్‌నగర్, సిద్ధార్థనగర్‌లో సీసీ రోడ్లు, కాలువలకు జీవీఎంసీ నిధులతో రూ.63లక్షల 49 వేల రూపాయల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

విశాఖతూర్పు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని 13వ వార్డులో 63 లక్షల 49 వేల రూపాయల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో మాట్లాడుతూ... చేపట్టిన పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ కెల్ల.సునీత, సత్యనారాయణ దంపతులు తమ వార్డును అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తూ ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు కొనియాడారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీకారం

భీమిలి (చైతన్యరథం): జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో రూ.1.27 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.42 లక్షలతో ఆధునీకీకరించిన కృష్ణానగర్ కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు. నేరెళ్లవలస కాలనీ, ఎగువపేట, గొల్లలపాలెం, అప్పికొండ వారి వీధి, కృష్ణా కాలనీ, నల్లి వీధి తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులను చేపట్టనున్నారు. నియోజకవర్గంలోని ప్రతి జీవీఎంసీ వార్డులో రూ.15 కోట్ల అంచనాతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసేలా జగన్ పర్యటనలు

● సభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరించిన వారికి పరామర్శలా? మండిపడ్డ ఎంపీ అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పులివెందుల ఎమ్మెల్యే జగన్.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జోగి రమేష్ ఇంటికి వెళ్లారని, సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన వ్యక్తుల ఇంటికి పరామర్శకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. జగన్ పర్యటనలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని ఎంపీ ధ్వజమెత్తారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయని ఎంపీ అప్పలనాయుడు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా సీఎం చంద్రబాబునాయుడు చర్యలు చేపడుతుంటే.. దానికి జగన్ ఆటంకం కలిగిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. జగన్ పర్యటనలపై ప్రజలు విసుక్కుంటున్నారని.. వైసీపీ నేతలు బూతు పురాణాలు తగ్గించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్లు జగన్ తన పర్యటనలు చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సమాజానికి మార్గదర్శకంగా రాజకీయ నేతలు ఉండాలని హితవుపలికారు. వైసీపీ నేతలు.. వంగవీటి రంగా కోసం ఎప్పుడైనా విజయవాడలో ఒక్క కార్యక్రమమైనా చేశారా? అని ప్రశ్నించారు. దేశ రాజధాని ఢిల్లీలో తిరుపతి లడ్డూపై చర్చ జరుగుతోందని.. ఎవరైనా లడ్డూ ఇస్తే ఎవరి హయాంలో తయారయ్యిందని అడుగుతున్నారని ఎంపీ పేర్కొన్నారు. కాపులకు, బీసీలకు రక్షణగా ఉన్నది టీడీపీ మాత్రమే అని స్పష్టం చేశారు. తనలాంటి వారిని చట్టసభలకు పంపిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకి దక్కుతుందని ఎంపీ అప్పలనాయుడు ప్రశంసించారు.

# భారత్ అండర్-19 క్రికెట్ టీమ్ ప్రపంచకప్ గెలుపు దేశానికి గర్వకారణం

●ఏసీఏ తరుపున అభినందనలు తెలిపిన ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్



విజయవాడ (చైతన్యరథం): అండర్ -19 క్రికెట్ వరల్డ్ కప్ సాధించిన యువ భారత క్రికెట్ జట్టు దేశానికి గర్వ కారణమని ఏసీఏ ప్రెసిడెంట్ శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ అన్నారు. ఈమేరకు భారత్ అండర్--19 క్రికెట్ టీమ్‌కు ఏసీఏ తరుపున అభినందనలు తెలుపుతూ శుక్రవారం వీరివురు ఒక ప్రకటన విడుదల చేశారు. హరారెలో అండర్ -19 వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టు ఇంగ్లాండ్‌పై 100 పరుగుల తేడాతో విజయం సాధించి ఆరోసారి ప్రపంచ కప్‌ను సాధించి అంతర్జాతీయ వేదికపై దేశ గౌరవాన్ని మరోసారి నిలబెట్టారని పేర్కొన్నారు. 80 బంతుల్లో 175 పరుగులతో చెలరేగి ఆడటంతో పాటు ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్య వంశీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అండర్ -19 ఇండియన్ టీమ్ విజయం దేశ యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. భారత యువ క్రికెటర్లు ప్రదర్శించిన ఆటతీరు, క్రమశిక్షణ, పట్టుదల ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో జట్టు సభ్యుల సమిష్టి కృషితో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని చాటిందని పేర్కొన్నారు. ఈ విజయం వెనుక ఆటగాళ్లతో పాటు కోచ్‌లు, సహాయక సిబ్బంది కృషి కూడా కీలకమని కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు తెలిపారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడిని ఎదుర్కొని విజయం సాధించడం నిజంగా ప్రశంసనీయమని అన్నారు. క్రికెట్ లో యువ ప్రతిభను ప్రోత్సహించడంలో బీసీసీఐతో పాటు ఏసీఏ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అండర్--19 వరల్డ్ కప్ గెలుచుకున్న భారత జట్టుకు, కోచ్‌లు, సహాయక సిబ్బందికి ఏసీఏ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పార్టీని బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్



రాజాం (చైతన్యరథం): గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్, కార్యకర్తే అధినేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 325 వినతులు వస్తే 277 వినతులు పరిష్కరించామని చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 235 మంజూరు చేశామన్నారు. మొత్తం రూ.2కోట్లు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. 17మంది లబ్ధిదారులకు రూ.5ల క్షల 95వేలు విలువగల చెక్కులను అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. టీడీపీ పట్టణ అధ్య క్షుడు నంది సూర్యప్రకాషరావు, గురవాన నారాయణరావు, వల్లూరు గణేష్, దూబ ధర్మారావు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు అందరికీ అందించటమే ప్రభుత్వ ధ్యేయం

● ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో అందే క్రమంలో అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం ఆశ్రమ బాలికల పాఠశాల ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆస్పిరేషనల్ ప్రోగ్రామ్ ప్రతినిధి హేమ సౌజన్యంలో శుక్రవారం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు పాఠశాల యాజమాన్యం మరియు కార్యక్రమ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఇప్పటికే అభివృద్ధి ఫలాలు అందే క్రమంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి ఆయా మండలాల్లో ఆపరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్ ద్వారా అభివృద్ధి చర్యలు కొరకు రూపకల్పన చేసి దానిని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో ప్రాముఖ్యంగా ప్రతి గ్రామానికి ప్రతి పౌరునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అభివృద్ధి ఫలాలు అందేలా చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 329 జిల్లాల్లో 513 బ్లాక్స్ ను ఎంపిక చేయగా మన నియోజకవర్గంలో గంగవరం, మారేడుమిల్లి, వై. రామవరం మండలాల్లో దీనిని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వైసీపీ దండయాత్రలతో ప్రజలకు నరకయాతన!

**●వైసీపీ నాయకులుపై సుమోటోగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి: దేవినేని ఉమా డిమాండ్**



మైలవరం (చైతన్యరథం): పోలీస్ ఆంక్షలు, నిబంధనలను తుంగలో తొక్కుతూ పరామర్శల పేరుతో వైసీపీ నేతలు దండయాత్రలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని టీడీపీ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గొల్లపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విజయవాడ--హైదరాబాద్ జాతీయ రహదారిపై వైసీపీ పరామర్శల కారణంగా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయి సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లపూడి నుంచి ఇబ్రహీపట్నం వెళ్లేలోపే వైసీపీ కార్యకర్తలు రాంబాబు, భార్గవ్ అనే ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇంతటి విషాదం జరిగినా కనీసం సంతాపం ప్రకటించే మనసు కూడా లేకపోవడం వైసీపీ నేతల మానవత్వ రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. "పరామర్శలకు వస్తున్నారా? ప్రాణాలు బలిగొనేందుకు వస్తున్నారా?" అని ఆయన తీవ్ర ప్రశ్న సంధించారు. గతంలో పల్నాడు పర్యటనలో జగన్ కారు కిందపడి సింగయ్య అనే కార్యకర్త మృతిచెందిన ఘటనను ప్రస్తావించిన దేవినేని ఉమా... జయవర్ధన్ రెడ్డి ఒత్తిడితో ఆ ఘటనను దాచిపెట్టే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. మీ కళ్ల ముందే ఇలాంటి సంఘటనలు జరిగితే కాపాడే ప్రయత్నం చేయకపోవడం, సంతాపం కూడా ప్రకటించకపోవడం ఎంతటి దుర్మార్గమని ఆయన నిలదీశారు. ఒకవైపు మీ బాబాయ్ ఢిల్లీలో కల్తీ జరిగిందని చెబుతుంటే, మరోవైపు మీరు కల్తీ జరగలేదని చెప్పడం వైసీపీ లోని అంతర్గత విభేదాలు, అబద్ధాల రాజకీయానికి నిదర్శనమని అన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో చేసిన మహాపాపాలు వైసీపీ నేతలను వెంటాడుతున్నాయని, అదే తప్పులపై తప్పులు చేయిస్తున్నదని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు. వైసీపీకి ఒక్క ఎజెండానే ఉందని, అది చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లను తిట్టడమేనని విమర్శించారు. మొన్న రాంబాబు ఇంటివద్ద, ఈరోజు జోగి రమేష్ ఇంటివద్ద కూడా అదే అబద్ధాలు, అసత్యాల ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఇలాంటి పరిణామాలపై పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని దేవినేని ఉమా కోరారు. ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా రాజకీయాలు చేస్తే చరిత్ర క్షమించదని ఆయన హెచ్చరించారు.

## ఆరు రోజులుగా హడలెత్తించిన పెద్దపులి

**● ఆటవి శాఖ భారీ రెస్క్యూ... ఆపరేషన్ టైగర్ విజయవంతం**



తూర్పుగోదావరి (చైతన్యరథం): జిల్లాలో గత ఆరు రోజులుగా కంటి మీద కునుకు లేకుండా ముప్పుతిప్పలు పెట్టిన పెద్దపులిని ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు బంధించారు. కొత్త చెరువు వద్ద గన్ ద్వారా మత్తు ఇచ్చి పులిని అటవీశాఖ అధికారులు ఈరోజు సాయంత్రం పట్టుకున్నారు. పులి మత్తులోకి జారుకోవడంతో అధికారులు బోనులో రాజమహేంద్రవరం తరలించారు. వైద్య పరీక్షల తర్వాత పులిని అభయారణ్యంలోకి వదిలే అవకాశం ఉంది. పులిని బంధించేందుకు పుణె నుంచి నిపుణుల బృందం వచ్చింది. పెద్దపులి కోసం ట్రాప్ కెమెరాలు, థర్మల్ డ్రోన్లు, ఆధునిక పరికరాలను నిపుణులు వాడారు. కొత్త చెరువు వద్ద పారిపోతున్న పులిని వెంబడించి, గన్ ద్వారా మత్తు ఇచ్చి పులిని అటవీ అధికారులు బంధించారు. పులిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు తీవ్రంగా శ్రమించారు.

**తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు :** తూర్పుగోదావరి జిల్లాలో పెద్దపులి సంచారంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురైన విషయం తెలిసిందే. ఈరోజు(శుక్రవారం) ఉదయం రాయవరం మండలం కూర్మాపురంలో పాడుబడిన ఇంట్లో పులి గాండ్రింపులు వినిపిస్తున్నట్లు స్థానికులు చెప్పడంతో అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. తొలుత అనుమానించినప్పటికీ ఆ తర్వాత పులి ఆ ఇంటిలోనే ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. పులిని బంధించేందుకు నిపుణులు, అటవీశాఖ సిబ్బంది ప్రయత్నాలు చేశారు. తుపాకిలో మత్తు ఇంజక్షన్ లోడ్ చేసి పులిని షూట్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో అది బెదిరిపోయి పాడుబడిన ఇంటి నుంచి సమీపంలోని పొలాల్లోకి వెళ్లింది. కూర్మాపురంలో ఓ దూడను చంపి తినేసింది. పెద్ద పులి సంచారం, గాండ్రిపులతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

**రంగంలోకి రెస్క్యూ బృందం:** పులి కడుపు నిండడంతో తోటల్లో విశ్రాంతి తీసుకునే అవకాశం ఉందని మొదట అటవీశాఖ అధికారులు భావించారు. అది చంపిన పశువుల కళేబరాల కోసం ఆ ప్రాంతానికి తిరిగి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. జనాలు ఆ ప్రాంతాల్లో ఎక్కువగా తిరగడంతో దాని దిశను మార్చుకుంటోందన్నారు. అది తిరిగే ప్రాంతాలు, పొలాలను పసిగట్టేలా థర్మల్ డ్రోన్ పంపేందుకు ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు తెలిపారు. అది ఏ స్థితిలో ఉందో గమనించి, మత్తు ఇచ్చి బంధిస్తామన్నారు. గత 6 రోజులుగా జిల్లాలో సంచరిస్తున్న పులిని పట్టుకునేందుకు రెస్క్యూ బృందం రంగంలోకి దిగింది. పుణె కేంద్రంగా వన్యప్రాణుల సంరక్షణ, పునరావాసం, చికిత్స తదితర విభాగాల్లో ఈ 'రెస్క్యూ' సంస్థ విశేష సేవలు అందిస్తూ గుర్తింపు పొందింది. ఈ సంస్థ నుంచి 2 ప్రత్యేక వాహనాల్లో అయిదుగురు గురువారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. పుణె నిపుణుల బృందం, పశువైద్య నిపుణులు కలిసి రాత్రి 8.30 గంటల సమయంలో తమ ఆపరేషన్ ప్రారంభించినట్లు చెప్పారు. చివరికి శుక్రవారం రాత్రి తూర్పుగోదావరి జిల్లా కూర్మాపురం గ్రామంలో పెద్దపులిని అటవీ అధికారులు బంధించారు. దీంతో జిల్లా వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆటవి శాఖ అధికారులకు ఎమ్మెల్యే వేగుళ్ళ అభినందనలు



మండపేట (చైతన్యరథం): గత కొన్ని రోజులుగా ప్రజలందరినీ హడలెత్తిస్తున్న పెద్ద పులిని వ్యూహాత్మంగా పట్టుకుని బంధించిన అన్ని శాఖల అధికారులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. ఎక్కడో మహారాష్ట్రలో తప్పిపోయిన పులి మండపేట నియోజకవర్గం వరకు చేరుకోవడం గొప్ప విషయమన్నారు. మొత్తానికి ఆ పులికి మన మండపేట నియోజకవర్గంలోనే ముగింపు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకానొక దశలో సిబ్బంది సరిపోకపోవడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి అదనపు బలగాలను దింపడం జరిగిందన్నారు. ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లో పులి నీ బంధించి తీరాలని అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. అనుకున్న ప్రకారం పక్కా ప్రణాళికతో పులిని బంధించడం జరిగిందన్నారు. కాగా మత్తు మందుతో పులిని పట్టుకున్న అనంతరం దాని వద్దకు వెళ్లేందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రయత్నించగా అధికారులు సున్నితంగా వారించారు.

## ఏఐ టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

**●కృత్రిమ మేధ ప్రపంచ భవిష్యత్తును శాసించబోతోంది**

**●ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు : ఎంపీ పుట్టా మహేష్**



ఏలూరు (చైతన్యరథం): ఏఐ నైపుణ్యాలను నేర్చుకుని దేశంలో, రాష్ట్రంలో ఏలూరు విద్యార్థులు అందరికంటే ముందు ఉండాలనే ఉద్దేశంతో ఏఐ లాబ్స్ ఏర్పాటుపై దృష్టి పెట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు విద్యతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కృత్రిమ మేధ నైపుణ్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఏఐ లాబ్స్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం చేపట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విజన్‌కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. తాను చదువుకునే సమయంలో కంప్యూటర్ నేర్చుకున్నానని, ఇప్పటి విద్యార్థులు కంప్యూటర్‌తో పాటు పరిజ్ఞానాన్ని పొందవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో జాబ్ స్కిల్స్‌లో పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాబోవు రోజుల్లో రోబోలు, ఏఐ ద్వారానే అన్ని పనులు చేసే పరిస్థితి రాబోతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత ఐటీ విద్యా మంత్రి నారా లోకేష్‌ల పట్టుదలతో అమరావతిలో ఏర్పాటు కాబోతున్న క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మారనున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. టెక్నాలజీ, స్టార్టప్, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి అమరావతిలో ప్రారంభించబడిన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సేవలను ఉపయోగించుకోవాలని ఎంపీ సూచించారు. టెక్నాలజీ ఉపయోగించుకుని కొత్త ఆవిష్కరణలు చేసే ప్రతిభ గల విద్యార్థులు ముందుకు వస్తే టాటా ఇన్నోవేషన్ సెంటర్‌కి పంపించడం ద్వారా వారి కలలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ హామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక నేతలు, ఓఆర్ఆర్‌సీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నేహా భండారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెడనలో ఎమ్మెల్యే కాగిత గ్రీవెన్స్‌డే

**● ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి... సమస్యల పరిష్కారానికి కృషి**



పెడన (చైతన్యరథం): ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజలు, పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరించిన ఆయన... సమస్యలపై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిష్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రీవెన్స్‌డే నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రీవెన్స్ డేలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సమస్యలు పరిష్కారానికి వినతులు అందిస్తున్నారని, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తాము పనిచేస్తున్నామని, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ... సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తెలిపారు. కూటమి పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నామని అన్నారు. వైసీపీ పాలనతో దగపడిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబునాయుడు తిరిగి పున:నిర్మిస్తున్నారని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని అన్నారు.

# ప్రజలకు - ప్రభుత్వానికి వారధిగా పార్టీ నాయకులు పనిచేయాలి : చీఫ్ విప్ ఆంజనేయులు

**◆మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుల శిక్షణ**

**◆అరకు పార్లమెంట్‌తో ప్రత్యేక సమావేశం**



మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ అధ్యక్షులు మరియు పరిశీలకుల శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు/ పరిశీలకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, నియోజకవర్గాల వారీగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. కూటమి ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లే బాధ్యతను పార్టీ నాయకులు, పరిశీలకులు సమన్వయంతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు పార్టీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడంపై దిశానిర్దేశం చేశారు. రాబోయే రాజకీయ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. పార్టీ విజయంలో ప్రతి కార్యకర్త, నాయకుడి పాత్ర కీలకమని చీఫ్ విప్ స్పష్టం చేశారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో తోపుడు బండి అందజేత




మంగళగిరి (చైతన్యరథం): ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలోని ఇద్దరు చిరువ్యాపారులకు చేయూతనందించారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామానికి చెందిన షేక్ అలీమ్‌బికి టిఫిన్ బండి, తాడేపల్లి 12వ వార్డుకు చెందిన రత్నకరం ఏడుకొండలకు తోపుడు బండి అందజేశారు. తమ వ్యాపారానికి అవసరమైన టిఫిన్, తోపుడు బళ్లు అందించాలని లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా శుక్రవారం అందజేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కురగంటి మల్లేశ్వరరావు, మహమ్మద్ ఆరిఫ్, వాసిరెడ్డి శ్రీనివాసరావు, ఇజ్జిగాని శంకర్, చిట్టిబొమ్మ రాజశేఖర్, ఇజ్జిగాని భవాని శంకర్, గడ్డం రవి, సికా శివయ్య, కంచర్ల కోటేశ్వరరావు, చేకూరు శివ నాగేశ్వరరావు, షేక్ బాజీ, శృంగారపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో రీ సర్వే... పాస్ పుస్తకాల పంపిణీ



నందిగామ (చైతన్యరథం): నందిగామ మండలం కేతవీరుని పాడు గ్రామంలో శుక్రవారం రీ సర్వే పూర్తయిన రైతులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రెవెన్యూ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియ ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రైతుల భూ హక్కులు స్పష్టంగా నమోదవుతాయని పేర్కొన్నారు. భూమి విషయంలో ఎలాంటి అనుమానాలు లేకుండా రైతులకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

రైతులకు అవసరమైన అన్ని ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూజివీడు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**●నూజివీడు మునిసిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



ఏలూరు (చైతన్యరథం): నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025-2026 సంవత్సరముకు సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2026-27 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలుపై సుదీర్ఘంగా సమీక్షించారు. శాఖలు వారీగా, వార్డులు వారీగా, పనులు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... నూజివీడు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకు నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. మునిపాలిటీ సేవలు ప్రజలకు సంతృప్తి చెందేలా ఉండాలని, అంతేగాని మునిపల్ కార్యాలయంపై ఏఒక్క ఫిర్యాదు వచ్చినా క్షమించేది లేదని స్పష్టం చేశారు. త్రాగునీరు, డ్రైన్లు, శానిటేషన్ పక్కాగా ఉండాలని, ఏ ఒక్కటి లోటుకనబడినా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని ఎక్కడా త్రాగునీటికీ ఎటువంటి సమస్య రాకుండా పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలన్నారు. ఇందుకు నిధులు కొరత ఉండదని చెప్పారు. మునిపల్ పరిధిలో పార్కులు అన్నింటిని అభివృద్ధి చేసి ప్రజలకు వాడుకులోకి తేవాలని అన్నారు. చిన్నారులకు, వృద్ధులకు, విశ్రాంత ఉద్యోగులకు ఉదయం పూట వాకింగు చేసుకుటకు, ఉల్లాసంగా కొంత సమయాన్ని గడపడం కోసం పార్కులు అభివృధి చాలా అవసరం అన్నారు. కుటుంబ, బంధు, స్నేహబంధాలు మరింత బలపడటానికి, పర్యావరణం పరిరక్షణకు, ఆరోగ్యవంతమైన జీవితానికి చాలా అవసరం అన్నారు. నూజివీడు మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, డ్రైన్లు అభివృద్ధి, పారిశుధ్యం, రహదారులు అభివృద్ధి, పేదలు గృహనిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

# టీడీపీ నాయకులకు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ దిశానిర్ధేశం



అమరావతి (చైతన్యరథం): "మనం ముందుగా వినాలి... తర్వాత స్పందించాలి... ఆపై అమలు చేయాలి. ప్రతి బూత్ స్థాయిలో బలమైన నెట్‌వర్క్ ఉండాలి. ప్రతి నాయకుడు తన పరిధిలో అందుబాటులో ఉండాలి." అని తాడికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కమ్యూనిటీ మీటింగ్స్, చిన్న చిన్న సమావేశాలు, సేవా కార్యక్రమాలు ఇవే ఓటర్లతో బలమైన అనుబంధం కల్పిస్తాయని అన్నారు. పార్టీ కేడర్‌తో గ్రౌండ్ లెవల్‌లో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని వారి అభిప్రాయాలు, అనుభవాలు వినాలని అన్నారు. స్థానిక స్థాయిలో ఉన్న సవాళ్లపై చర్చించి పలు సూచనలు చేశారు. బూత్ స్థాయిలో సమన్వయం పెంచడం, ప్రతి వర్గంతో సత్ససంబధాలు కొనసాగించడం అవసరమని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ప్రజల సమస్యలు, వారి అర్జీల స్వీకరణ, సత్వర పరిష్కారం ఇవన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న గ్రీవెన్స్ డేలో భాగమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# నైతికత గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదం

**● బూతు నాయకుల్ని ప్రోత్సహించడమే వైసీపీ సంస్కృతి : మండిపడ్డ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**




పెదకూరపాడు (చైతన్యరథం): మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసి అరెస్ట్ అయిన తర్వాత ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్మోహన్‌రెడ్డి నైతికతపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తీవ్రంగా విమర్శించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, బూతులు, బెదిరింపులు, దౌర్జన్య రాజకీయాలు చేసిన నేతలను కాపాడేందుకు జగన్ బయలుదేరడం సిగ్గుచేటన్నారు. చట్టం తన పని తాను చేస్తుంటే, దానికి అడ్డుపడేలా డ్రామాలు చేయడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. 38వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు పరస గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి సమస్యలను నేరుగా విని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కువ సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశమై గ్రామాన్ని అభివృద్ధి చేసేలా పని చేయాలన్నారు. ప్రజలకు చేరువలో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి నాయకులు కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా నా దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# పకడ్బందీగా మహాశివరాత్రి ఏర్పాట్లు

## శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మంత్రి ఆనం ప్రత్యేక సమీక్ష



శ్రీకాళహస్తి, (చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆనంఆదేశించారు. భక్తుల క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలను సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి , తదితర ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ఆరా

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని 132/33 విద్యుత్ కార్యాలయాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు సబ్ స్టేషన్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు, ట్రాన్స్ ఫార్మర్లు, మరమ్మతులు చేయాలని అభివృద్ధి కి సంబంధించిన ఏ విషయం అయినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలి అని అధికారులకు ఆదేశించారు.



# రాజముద్రతో పాస్ పుస్తకాల పంపిణీ

## కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి రైతులకు పాసు పుస్తకాలను అందజేశారు. ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త తరహా పాసు పుస్తకాల్లో క్యూ ఆర్ కోడ్, భూమి విస్తీర్ణం, ఎనిమిది దిక్కుల హద్దులు పొందుపరచడం ద్వారా భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఒకే పత్రంలో లభిస్తుందని తెలిపారు. ఇకపై బ్యాంకు లోన్ కోసం అధికారులు రైతుల పొలాలకు రావాల్సిన అవసరం లేకుండా, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తేనే భూమి వివరాలన్నీ స్పష్టంగా కనిపిస్తాయని చెప్పారు. దీని వల్ల రుణాల ప్రక్రియ వేగవంతమై, రైతులకు సమయం ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో పాసు పుస్తకాలపై వ్యక్తిగత ఫోటోలు ముద్రించడాన్ని ఆయన విమర్శించారు. ప్రజల ఆస్తులపై రాజకీయ ముద్రలు ఉండకూడదని స్పష్టం చేశారు. రాష్ట్ర చిహ్నంతో రాజముద్ర కలిగిన కొత్త పాసు పుస్తకాలను ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 120 సంవత్సరాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భూములకు రీసర్వే చేపట్టి, పాత రికార్డుల గందరగోళాన్ని తొలగిస్తూ కొత్త హద్దులను ఖరారు చేశామని ఎమ్మెల్యే వివరించారు. గతంలో సమాన భాగాలుగా ఉన్న భూముల్లో కొలతల తేడాల వల్ల ఏర్పడిన సమస్యలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించిందని చెప్పారు. రైతులు తమ పాసు పుస్తకాల్లో ఏవైనా పొరపాట్లు గమనిస్తే వెంటనే తహసీల్దార్ కార్యాలయం లేదా సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుని సవరణ చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భూమి కొనుగోలు, అమ్మకాలన్నీ ఇదే రికార్డు ఆధారంగా జరుగుతాయని తెలిపారు. కొత్త పాసు పుస్తకాలు తెలుగు తో పాటు ఇంగ్లీష్‌లో కూడా ముద్రించడంతో, ఇతర రాష్ట్రాల వారు లేదా భాష తెలియని బ్యాంకు అధికారులు సైతం భూమి వివరాలు సులభంగా అర్థం చేసుకునే వీలుందని అన్నారు. విదేశాల్లో స్థిరపడిన రైతుల పిల్లలు కూడా తమ పొలాల స్థితిగతులను ఆన్‌లైన్‌లోనే తెలుసుకునే సౌకర్యం కల్పించామని చెప్పారు. కొత్తపల్లి సహా పరిసర పంచాయతీలకు సాగునీరు అందించే దిశగా గ్రావిటీ విధానంలో కాలువల ద్వారా నీళ్లు తీసుకురావడానికి సర్వే చేపడుతున్నామని, అవసరమైతే లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పరిశీలిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో ఇప్పటికే సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, మిగిలిన రహదారులు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్లో రూ. 236 కోట్లతో అభివృద్ధి పనులు


## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడి




నెల్లూరు రూరల్, (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ 236 కోట్ల రూపాయలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 200 కిలోమీటర్ల త్రాగునీటి పైప్‌లైన్లు, అన్ని విలీన గ్రామాలలో నిర్మాణం జరుగుతోందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. 41వ డివిజన్ పరమేశ్వరి నగర్, 30వ డివిజన్‌లో అతిపెద్ద కాలనీ అయిన వై.యస్.ఆర్. నగర్‌లో, 31వ డివిజన్ అక్కచెరువుపాడు, అంబాపురంలో వాటర్ ట్యాంక్‌లు నిర్మాణం వల్ల ప్రజలకు త్రాగునీటి సమస్యలు ఉండవన్నారు. దీనికోసము 125 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నాము. మరో 111 కోట్లతో 18, 19, 20, 30, 35, 41 డివిజన్‌లలో 51కి.మీ. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేయడం జరుగుతుంది. దీనిద్వారా ప్రజలకు డ్రైనేజ్ సమస్య లేకుండా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి పొంగూరు నారాయణ చొరవతీసుకొని ఈ నిధులు విడుదల చేయించినదానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అతిత్వరలో అభివృద్ధి జాతరను తలపించే రీతిలో 236 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు ప్రజల సమక్షంలో శంకుస్థాపన జరుగుతుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి అడుగులో సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి ఫరూక్, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నగర ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్, కమీషనర్, అధికారయంత్రాగానికి ఋణపడి ఉంటామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని, రాష్ట్రంలోనే అభివృద్ధి పనులలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెడతానన్నారు.

# రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

పెద్దారవీడు మండలం, గొబ్బూరు గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు, గొబ్బూరు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతులకు ఇచ్చిన పాసు పుస్తకాలపై కూడా జగన్ మోహన్ రెడ్డి తన ఫోటో వేసుకుని, ప్రభుత్వ పథకాలను వ్యక్తిగత ప్రచారానికి వాడుకున్నారని విమర్శించారు.కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రైతుల హక్కును గౌరవిస్తూ, ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.



## ఎరువుల ప్రయోగశాలలకు ఎంత నిధులు ఖర్చు చేశారు?

### లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న

నెల్లూరు, (చైతన్యరథం): దేశవ్యాప్తంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఎరువుల ప్రయోగశాలల బలోపేతానికి ఎన్ని నిధులు ఖర్చు చేశారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శుక్రవారం లోక్‌సభలో ఆయన పలు అంశాలపై ప్రశ్నించారు. దేశంలో ప్రస్తుతం పనిచేస్తున్న ఎరువుల పరీక్ష ప్రయోగశాలలు, వాటి సామర్థ్యం, గత ఐదేళ్లలో ప్రయోగశాలలు పరీక్షించిన మొత్తం ఎరువుల నమూనాల సంఖ్య, దేశవ్యాప్తంగా సకాలంలో పరీక్షలు, నాణ్యత అమలును నిర్ధారించడానికి తీసుకున్న చర్యలు, ఖాళీల భర్తీ వివరాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 84(కేంద్ర ప్రభుత్వం 4, రాష్ట్ర ప్రభుత్వాలు 80) ఎరువుల పరీక్షల ప్రయోగశాలలు ఉన్నాయని, వాటి 2024-25 వార్షిక సామర్థ్యం 1,88,236 అన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 ఎరువుల ప్రయోగశాలలు ( అనంతపురం, బాపట్ల, తాడేపల్లిగూడెం) ఒక్కోదాని సామర్థ్యం 3500 అన్నారు. దేశవ్యాప్తంగా 2024-2025 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా ప్రయోశాలల నిర్వహణకు రూ.202.25 కోట్లు మంజూరు చేయగా.. ఇప్పటివరకు ఖర్చు చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 3 ప్రయోగశాలలకు రూ.8.81 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇక ఏపీకి 2020-21లో రూ.8.92 కోట్లు, 2021-22లో రూ.1.68 కోట్లు, 2022-23లో రూ. 4.37 కోట్లు, 2023-24లో రూ.9.52 కోట్లు మంజూరు చేయగా.. రూ. 4.20 కోట్లు ఖర్చు చేశారన్నారు. మిగతా ఏ సంవత్సరంలోనూ ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రయోగశాలల్లో ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు రాష్ట్రానికి రాష్ట్రానికి మారుతూ ఉంటాయని, స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రయోగశాలల లక్ష్యం, సిబ్బంది, ఖాళీలను భర్తీ చేసే విధానాన్ని నిర్ణయించే అధికారం ఉందన్నారు. ఎరువుల సకాలంలో పరీక్ష కోసం, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ ఎరువుల నియంత్రణ ఉత్తర్వును నోటిఫై చేసిందని, 1985లో ప్రయోగశాలలకు పరీక్షా ప్రోటోకాల్, విశ్లేషణ పరికరాల సమయ పరిమితిని నిర్దేశించారన్నారు.

# ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

## వైసీపీ నేతలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం



అనంతపురం, (చైతన్యరథం):రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి గంగపూజ నిర్వహించారు. చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న పంటల వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించడం లేదా అని నిలదీశారు. కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ఈ రోజు 40టీఎంసీల మేర నీరు వస్తోందంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు వలనేనన్నారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు గత ఐదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 804కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతో పాటు 30శాతం కాలువ త్రవ్వకం పనులు కూడా జరిగాయన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కనీసం సెంటు భూమి సేకరించలేదు, తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. పైగా పుట్ట కనుమ, సోమవాండ్లపల్లి రిజర్వాయర్ల స్థానంలో పుట్టకనుమ రద్దుచేసి కొత్తగా దేవరకొండ, ముట్టాల, గౌరిదిండ్ల రిజర్వాయర్లు తెస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ రిజర్వాయర్లు కాదు కదా.. కనీసం సెంటు భూమి కూడా సేకరించలేదన్నారు. వైసీపీ ఆ రోజే చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే.. నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యేదన్నారు. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఈ పనులు మళ్లీ పునః ప్రారంభించామన్నారు. అసలు వైసీపీ నాయకులు మాట్లాడేందుకు ఏమీ లేక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తలకెత్తుకున్నారన్నారు. అనుమతులు లేకుండానే మట్టి పనులు చేసి రూ.900 కోట్లు కొల్లగొట్టారని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టును అనుమతులు లేని కారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వ 19 నెలలపాలనలో రూ.8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. అంతేకాకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని రిజర్వాయర్లలో నీరు ఉండేలా చేశారన్నారు. ప్రస్తుతం వైసీపీ నేతలు తమ ఉనికి కోసమే ఛలో పోతిరెడ్డిపాడు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల విషయంలో వైసీపీ నాయకులతో చెప్పించుకునే స్థితిలో ఈ ప్రభుత్వం లేదని.. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించిందని స్పష్టం చేశారు.



5 నూతన బొలెరో వాహనాలను పుట్టపర్తి నియోజకవర్గ పోలీస్ శాఖకు అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి. పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరుచుకోవడానికి ఎమ్మెల్యే సింధూర రెడ్డి పిలుపు మేరకు నూతన వాహనాలు అందించిన దాతలు



పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ సమీపంలోని హంద్రీనీవా కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి అనంతరం రైతులతో ముఖా ముఖి నిర్వహించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కూటమి నాయకులు

# సీఎం చంద్రబాబు చొరవతో గాడిలో పడుతున్న రాష్ట్రం

పెనుకొండ, (చైతన్యరథం): సామాజిక సేవలో చేతన ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో చేతన ఫౌండేషన్ సహకారంతో 75 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక సేవలో లభించే సంతృప్తి ఎన్ని పదవులు వచ్చినా రాదన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరిన వెంటనే గత సంవత్సరం కుట్టు మిషన్లు, తోపుడు బండ్లను చేతన ఫౌండేషన్ అందజేసిందని గుర్తుచేశారు. మానవ సేవే మాధవ సేవ అనే నమ్మకంతో చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ అసమర్థత వల్ల విద్యా వ్యవస్థతో పాటు అనేక రంగాలు దెబ్బతిన్నాయని విమర్శించారు. 18 నెలల క్రితమే అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.

## ఎన్నికలు ఏవైనా గెలుపు మనదే కావలి

మార్కాపురం, చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం లో మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత తెలుగుదేశం నాయకులు పై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగుదేశం నాయకులు గ్రామాల్లో క్రింది స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ గెలవాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయా గ్రామల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ.. నంద్యాల జిల్లా, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు యన్ యం డి ఫరూక్ గారితో, బీసీ జనార్ధన్ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసిన టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



# ఒమన్‌లో దీనావస్థలోని ఆంధ్రా మహిళ ఆదుకున్న ఎన్నారై టీడీపీ

## తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

అనంతపురం, చైతన్యరథం): ధర్మవరానికి చెందిన షేక్ అబిదా అనే ఓ మహిళ తన కుటుంబ పోషణకు ఒమాన్ దేశం వెళ్ళటం జరిగింది. తను వర్క్ వీసాకు బదులుగా ఏజెంట్ ద్వారా విజిట్ వీసాపై ఆదేశానికి వెళ్ళింది. నెల రోజుల క్రితం ఒమన్‌కు వెళ్లిన షేక్ అబీదా, ప్రయాణం సమయంలోనే అస్వస్థతకు గురికాగా వెంటనే స్పందించిన విమానాశ్రయ అధికారులు క్లినిక్ సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలించారు. సుమారు 15 రోజుల చికిత్స అనంతరం ఆమె ఆరోగ్యం మెరుగుపడింది. అదే సమయంలో ఈ విషయం తెలుసుకున్న ఒమన్ ఎన్నారై టీడీపీ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యాన్ని సంప్రదించారు. వెంటనే తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఎన్నారై టీడీపీ సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ స్థానిక డెక్కన్ వింగ్‌తో కలిసి పూర్తి సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా ట్రీట్మెంట్‌కు సంబంధించిన బిల్లులు తన తిరుగు ప్రయాణానికి అవసరమైన విమాన టికెట్టుకు ఆర్థిక సహాయం అబిదా బేగంకు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కాగా, నిన్న ఫిబ్రవరి 4న ఆమె హైదరాబాద్‌కు బయలుదేరగా, అక్కడి నుంచి స్వస్థలం అనంతపురం జిల్లా ధర్మవరం చేరుకునేందుకు సహాయం కూడా చేశారు. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పిన ఒక ఏజెంట్ ఆమెను విజిట్ వీసాపై ఒమన్‌కు పంపగా, ఆరోగ్య సమస్యల వల్ల పని చేయలేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఆమె, చివరకు స్వదేశానికి తిరిగి రావాల్సి వచ్చింది. సకాలంలో తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ టీడీపీ సెల్, డెక్కన్ వింగ్ టీం మెంబర్స్ జోక్యం చేసుకోవడంతో ఆమె సురక్షితంగా భారత్‌కు చేరుకోగలిగింది. ఆమె తన అనుభవాన్ని పంచుకుంటూ, మహిళలుఏజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా తమ ప్రాంతంలోనే తెలుగుదేశం చెందిన నాయకులను లేదా ఎన్నారై టీడీపీ సెల్ వారిని లేదా నిర్ధారిత అధికారిక వర్గాలను మాత్రమే సంప్రదించాలని అబిదా బేగం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తనకు ఎంతో ఆదరణ ఇచ్చిన తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఇలాంటి టీంను అందించి తనకు ప్రాణ రక్షణ కల్పించినందుకు కన్నీటి పర్యంతమవుతూ తన కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# పరీక్షలను పండుగలా చేసుకోవాలి

## పరీక్షా పే చర్చా కార్యక్రమంలో విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపు



పరీక్షల ముందు ఒత్తిడిలో ఉండే విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపేలా పరీక్షా పే చర్చా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారితో మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఆ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను శుక్రవారం మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "పరీక్షలను సానుకూలంగా. ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది" అని రాసుకొచ్చారు. అలాగే ఈ వీడియోను అందరూ చూడాలని సూచించారు. ఈ వీడియోలో మోదీ విద్యార్థులతో మాట్లాడుతూ.. "నేను ప్రధానిని అయ్యాను. కానీ పనితీరు గురించి ప్రజలు ఎన్నో విషయాలు చెప్తుంటారు. ఆ సలహాలు అన్నీ తీసుకోవాలి. కానీ అందులో మనకు సరిపోయేది ఎంచుకోవాలి. నేను కూడా కొన్ని సూచనలు తీసుకొని, పనిలో మార్పులు చేసుకున్నాను. నా విలువలను మాత్రం వదులుకోలేదు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి. అదే ఎదుగుదలకు కీలకంగా మారుతుంది. ఆటలు ఆడటం అనేది ఒక నైపుణ్యం. వాటిని ఒక సరదాగా మాత్రమే చూడకండి. జూదం జోలికి వెళ్లకండి. బెట్టింగుల వంటి వాటికి వ్యతిరేకంగా మన దేశంలో చట్టాలు ఉన్నాయి. అలాగే గతం దగ్గరే ఆగిపోకుండా.. మీ ముందున్న దాన్ని చూసేందుకు ప్రయత్నించండి. ఇంకా చేయాల్సిన వాటి గురించి ఆలోచించండి. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోకండి. పరీక్షలను పండుగలా చేసుకోవాలి.. మీతో మీరు పోటీపడాలి" అంటూ పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరి ఆలోచనా విధానానికి తేడా ఉంటుందని గుజరాత్ విద్యార్థి సౌన్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు 4.5 కోట్ల మంది నమోదయ్యారు.

# తప్పిపోయిన వ్యక్తుల నగరంగా ఢిల్లీ

## ఆఘుమేఘాల మీద స్పందించిన పోలీసులు



ఢిల్లీలో 800 మందికి పైగా మిస్ అయ్యారంటూ ఆంగ్ల మీడియాలో పెద్దఎత్తున కథనాలు వచ్చాయి. 15 రోజుల వ్యవధిలోనే వారంతా అదృశ్యమయ్యారని వాటి సారాంశం. వార్తలపై తాజాగా దిల్లీ పోలీసులు స్పందించారు. "ఢిల్లీలో వ్యక్తులు తప్పిపోతున్నారనే వార్తలకు పెయిడ్ ప్రమోషన్స్ కారణమని మేం గుర్తించాం. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే ఇలాంటి ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. .గత ఏడాదితో పోలిస్తే.. కనిపించకుండా పోయినవారి సంఖ్యలో ఎలాంటి పెరుగుదల లేదని పేర్కొన్నారు. 2026లో నమోదైన కేసుల సంఖ్యలో తగ్గుదల కనిపించిందని చెప్పారు.. అలాగే తప్పుడు వార్తల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కానీ తాజా గణాంకాలను మాత్రం వెల్లడించలేదు. ఢ్లీ పోలీసు విభాగం డేటాను ఉటంకిస్తూ కొన్ని జాతీయ మీడియాల్లో కథనాలు ప్రచురితమయ్యాయి.. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 మధ్యలో సగటున రోజుకు 54 మంది కనిపించకుండా పోయారని ఆ కదనాలు పేర్కొన్నాయి. ఆ లెక్కన 800 మందికి పైగా మిస్ అయ్యారని అందులో 509 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించాయి. కొంతమందిని గుర్తించినట్లు తెలిపాయి. దీనిపై ఆద్మీపార్టీ విమర్శలు చేసింది. తప్పిపోయిన వ్యక్తుల నగరంగా ఢిల్లీ మారిందని అధికార భాజపాను దుయ్యబట్టింది. భాజపా ఈ విమర్శలను త్రోసిపుచ్చింది.

# ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేం : సుప్రీంకోర్టు



అవాంచిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది. మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17 ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పిటిషన్పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తు చేసింది. ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.



# రావాలనుకుంటే వచ్చేయండి

## ఇరాన్‌లో భారతీయులకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పిలుపు

ఇరాన్‌లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. భారతీయ విద్యార్థులకు ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తున్నామని. వారితో టచ్లో ఉన్నామని అన్నారు. ఈ మేరకు పార్లమెంట్‌కు ఆయన వివరాలు వెల్లడించారు. "టెహ్రాన్లోని భారత రాయబార కార్యాలయం ఇరాన్లో ఉన్న మన విద్యార్థులు సహా పౌరులతో నిరంతరం టచ్లో ఉంటూ.. ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తోంది. అవసరమైన సమయాల్లో సలహాలు ఇవ్వడంతోపాటు తగు సాయం అందిస్తోంది. ఇరాన్ గగనతలం తెరిచే ఉండటం. ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులు నడుస్తున్నందున అక్కడున్న భారతీయులను చిక్కుకుపోయిన వారిగా పరిగణించడం లేదు. అందుకే ప్రత్యేకంగా తరలింపు ప్రక్రియ చేపట్టలేదు. ఇరాన్లో పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు. ఇరాన్లోని 16 రాష్ట్రాల్లో ప్రస్తుతం తొమ్మిది నుంచి 10వేల మంది భారతీయులు ఉన్నారని జైశంకర్ వెల్లడించారు. వీరిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండగా.. కార్మికులు, యాత్రికులు, పర్యటకులు, వ్యాపారవేత్తలు సహా పలువురు నావికులు ఉన్నారని చెప్పారు. గగనతలం తెరిచే ఉన్నందున స్వదేశానికి రావాలని అనుకునే భారతీయులు వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించుకోవాలన్నారు.

# పీకే పార్టీకి సుప్రీంలో చుక్కెదురు

## ఎన్నికల రద్దు పిటిషన్ కొట్టివేత

ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బీహార్లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బీహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది.



# మాకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు



## అమెరికాకు షాకిచ్చిన పోలండ్

అమెరికాకు మరో మిత్ర దేశం షాకిచ్చింది. అగ్రరాజ్య సూచనలను పట్టించుకోలేదు సరికదా.. తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదంటూ చురకలంటించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపు నోబెల్ బహుమతికి నామినేట్ చేయడానికి పోలండ్ నిరాకరించడం ఇరుదేశాల మధ్య దౌత్య వివాదానికి దారితీసింది. ఈ పరిణామాలను అగ్రరాజ్య దౌత్యవేత్త తీవ్రంగా ఖండించగా.. పోలండ్ ప్రధాని ఘాటుగా బదులిచ్చారు. మధ్యప్రాచ్యంలో శాంతియుత పరిస్థితులు నెలకొల్పేలా చేసినందుకు గానూ.. వచ్చే ఏడాది నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును నామినేట్ చేయాలని అమెరికా, ఇజ్రాయెల్ నుంచి పోలండ్ పార్లమెంట్ కు ప్రతిపాదనలు వచ్చాయి. దీన్ని పోలండ్ స్పీకర్ తిరస్కరించారు. “బలవంతపు రాజకీయాలు, విధానాలతో ట్రంప్ అంతర్జాతీయ సంస్థలను అస్థిరపరుస్తున్నారు ఆయన నోబెల్ కు అనర్హులు. ఈ ప్రతిపాదనను మేం తిరస్కరిస్తున్నాం” అని పోలండ్ స్పీకర్ ప్రకటించారు.. ఈ చర్యను అమెరికా తీవ్రంగా పరిగణించింది. దీనిపై పోలండ్ లోని అమెరికా దౌత్యవేత్త టామ్ రోజ్ స్పందిస్తూ.. “ఇది ట్రంప్ ను అవమానించడమే. దీనివల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఆయనను మా దేశంలోకి రానివ్వకుండా బ్లాక్ లిస్ట్ చేస్తాం” అని పేర్కొన్నారు. దీనిపై పోలండ్ ప్రధాని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. “మిత్ర దేశాలు పరస్పరం గౌరవించుకోవాలి. అంతేగానీ ఇలా మాకు పాఠాలు చెప్పే ప్రయత్నం చేయొద్దు. దౌత్య సంబంధాలు ఎలా నిర్వహించాలో మాకు తెలుసు” అని హితవు పలికారు.

## హెచ్ 1బీ వీసాలపై కక్ష... భారతీయులపై వివక్ష!




అమెరికాలో టెక్సాస్ రాష్ట్రంలో జరిగిన ఓ సమావేశంలో అక్కడి భారతీయులు వివక్షకు గురయినట్లు తెలుస్తోంది. హెచ్-1బీ వీసాతో తమ నగరాన్ని ఆక్రమించారంటూ ఫ్రిస్కో నగరంలోని కౌన్సిల్ సమావేశంలో అక్కడి సంప్రదాయ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. అయితే, దీనికి హాజరైన భారతీయులు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినట్లు తెలుస్తోంది. 3న జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానిక పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. వాటి ప్రకారం.. ఫ్రిస్కో నగరంలో భారతీయుల సంఖ్య పెరిగిపోవడంపై కౌన్సిల్ సమావేశంలో మాట్లాడేందుకు రావాలని సోషల్ మీడియా కన్జర్వేటివ్ ఇన్ఫ్లుయెన్సర్లు కైలీ కాంబెల్, మార్క్ పలాసియానోలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొందరు వ్యక్తులు యూఎస్కు మద్దతుగా ఉండే టోపీలు, మాస్కులతోపాల్గొన్నారు. వారు హెచ్-1బీ వీసాకు, ఇక్కడి భారతీయులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్క్ పలాసియానో మాట్లాడుతూ.. ఇక్కడ భారతీయుల జనాభా పెరగడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇక్కడ వీసాల జారీలో మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. త్వరలో ఈ ప్రాంతం మొత్తం భారతీయులతో నిండిపోతుందని.. ఇప్పటికైనా అమెరికన్లు మేలుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన అమెరికన్ల ఉద్యోగాలను లాక్కొనే వీసా విధానానికి తాను. తన మద్దతుదారులు ఎప్పటికీ వ్యతిరేకమేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను సమావేశంలో పాల్గొన్న అనేకమంది ఇండో-అమెరికన్లు తీవ్రంగా ఖండించారు. హెచ్-1బీ వీసాల జారీలో జరుగుతున్న మోసాలను తాము వ్యతిరేకిస్తామని.. అయితే, ఇందుకు ఇక్కడ భారతీయులపై ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టారు. తాము ఇక్కడ జీవించడం వల్ల ఈ ప్రాంతానికి కూడా ప్రయోజనకరమని స్పష్టంచేశారు. నగరంలో నివసించే భారతీయులకు ఫ్రిస్కో మేయర్ జెఫ్. చెనీ మద్దతుగా నిలిచారు. కాగా, ఫ్రిస్కోలో భారతీయ మూలాలున్న జనాభా అధికం. ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం.. 2010లో 10 శాతంగా ఉన్న వీరి సంఖ్య ఇప్పుడు 33 శాతానికి పెరిగింది.



## అగ్రరాజ్యాల మధ్య కీలక అంగీకారం

తమ రెండు దేశాల మధ్య ఉన్నత స్థాయి మిలిటరీ-మిలిటరీ కమ్యూనికేషన్ ను పునరుద్ధరించుకోవాలని రష్యా, అమెరికా తాజాగా నిర్ణయించుకున్నాయి. అబుదాబీలో రష్యా, అమెరికా, ఉక్రెయిన్ సైనిక ఉన్నతాధికారుల మధ్య జరిగిన చర్చల్లో ఈ కీలక అంగీకారం కుదిరింది. అమెరికా ఐరోపా కమాండ్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. దీర్ఘకాలిక శాంతి కోసం పనిచేసేందుకు ఇది దోహదపడుతుందని తెలిపింది. ఉక్రెయిన్పై రష్యా యుద్ధం ప్రారంభానికి ముందు 2021లో రష్యా, అమెరికా తమ మధ్య ఉన్నత స్థాయి మిలిటరీ, మిలిటరీ కమ్యూనికేషన్ను సస్పెండ్ చేసుకున్న సంగతి గమనార్హం. కీవ్ దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా.. యూఏఈ రాజధాని అబుదాబీ వేదికగా రష్యా, ఉక్రెయిన్ రెండో రోజు కూడా చర్చలు కొనసాగించాయి. అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న ఈ రెండో రౌండ్ చర్చల్లో ఇప్పటివరకూ ఏయే అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నది అధికారికంగా వెల్లడి కాలేదు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్, ఐరోపాలో నాటో సుప్రీం అలైడ్ కమాండర్ జనరల్ అలెక్సస్ గ్రింకెవిచ్ తదితరులు తాజా చర్చల్లో పాల్గొన్నారు. అబుదాబీలోనే గత నెల్లో జరిగిన తొలి రౌండ్ సమాలోచనల్లోనూ విట్కాఫ్, కుష్నర్ పాల్గొన్న సంగతి గమనార్హం. మరోవైపు- రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఇప్పటివరకూ తమ సైనికులు 55. వేల మంది అమరులయ్యారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. ఇంకా చాలామంది సైనికుల జాడ తెలియరావడం లేదని కూడా పేర్కొన్నారు.

## విఫలమైతే బల ప్రయోగమే!

ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికాల మధ్య ఆయు చర్చలు ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో ఇరుదేశాలు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నాయా అని అంతా ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే బలప్రయోగానికి కూడా తమ దేశ అధ్యక్షుడు ట్రంప్ వెనుకాడబోరన్నారు. (అమెరికా కాలమానం ప్రకారం) విలేకరులతో మాట్లాడుతూ లీవిట్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒమన్ చర్చల్లో ఇరాన్తో ఒక ఒప్పందం కుదుర్చుకోవడం కోసం ట్రంప్ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అణురహిత కరాన్ డిమాండ్కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ క్రమంలో దౌత్యం సాధ్యం కాకపోతే.. ట్రంప్ ( ఐశీఋశ్రీఐ ంతీబఎజూ)నకు మరిన్ని ఎంపికలు ఉన్నాయని హెచ్చరించారు. చర్చల నేపథ్యంలో ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా ఆలీ ఖమేనికి ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. ‘ఖమేనీ కలత చెందక తప్పదు” అని వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా.. రివల్యూషనరీ గార్డ్స్ స్థావరంలోని అండర్ గ్రౌండ్లో టెహ్రాన్ దీర్ఘశ్రేణి ఖొర్రామ్షర్-4 క్షిపణులను మోహరించిందని స్థానిక మీడియా పేర్కొంది. అమెరికాకు చెందిన విమాన వాహక నౌకలు, యుద్ధనౌకలు, నిఘా విమానాలతో పాటు అనేకమంది అదనపు దళాలు ఈ ప్రాంతంలో ఇప్పటికే మోహరించిన సంగతి తెలిసిందే. ఇరాన్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో వేలాది మంది ఆందోళనకారులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళనకారులకు ఏమైనా జరిగితే తాము జోక్యం చేసుకుంటామని టెహ్రాన్ను హెచ్చరించారు. ఈ క్రమంలో అమెరికా యుద్ధనౌకలను ఆ దేశం దిశగా పంపించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఆ తర్వాత అణు చర్చలకు ఇరుదేశాలు అంగీకరించాయి. శుక్రవారం ఒమన్ వేదికగా ఇవి జరగనున్నాయి. ఇందులో అణు చర్చలతో పాటు మరికొన్ని విషయాలపై కూడా సమాలోచనలు జరపాలని టెహ్రాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి

## 30 మంది మృతి

పాకిస్థాన్లో ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. రాజధాని ఇస్లామాబాద్ లోని షియాలకు చెందిన ఓ ప్రార్థనా మందిరం దగ్గర జరిగిన ఈ ఘటనలో 30 మందికి పైగా మృతి చెందారు. మరో 160 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ బృందాలు.. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ఇస్లామాబాద్ లోని షెహజాద్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రార్థనా మందిరం గేటు దగ్గరకు చేరుకున్న ఓ సూసైడ్ బాంబర్.. ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ప్రార్థనల సమయంలో ఈ ఘటన జరగడంతో తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనకు పాల్పడింది. ఎవరనే విషయం తెలియనప్పటికీ.. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధమున్న ఓ విదేశీ పౌరుడు ఈ దాడికి పాల్పడినట్లు స్థానిక పోలీసులు. అనుమానిస్తున్నారు. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవకత్ మిర్జియేయెవ్ పాకిస్థాన్లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది.

## నైజీరియాలో నరమేధం

### 200 మంది మృతి

నైజీరియాలోని వారో, నుకు గ్రామాల్లో సాయుధమూకలు సృష్టించిన నరమేధంలో మృతుల సంఖ్య 200కి చేరింది. వీధుల్లో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నైజీరియా సైన్యం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఆపరేషన్లు నిర్వహించి 150 మందిని మట్టుబెట్టింది. సైనిక చర్యకు ప్రతిస్పందనగానే తాజా దాడులు జరిగాయని క్వారా గవర్నర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. దీన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కాట్సినా రాష్ట్రంలో కూడా దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక పోలీసులు తెలిపారు.

# ఫిజీ గజ.. గజ..!

## మసకబారుతున్న హనీమూన్ స్పాట్

బ్లూటూత్ ట్రెండ్ పసిఫిక్ దేశం ఫిజిని వణికిస్తోంది. పాపులర్ హనీమూన్ స్పాట్గా ఆ దేశానికి ఉన్న పేరు కాస్తా దెబ్బతింటోంది. దానిని హెచ్ఐవీ కేంద్రంగా మార్చేస్తోంది...! ఈ పరిస్థితిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ఆందోళన వ్యక్తం చేస్తోంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, డబ్ల్యూహెచ్ఓ గణాంకాల ప్రకారం.. పేజీలో 2024లో 1563 హెచ్ఐవీ కేసులు నమోదయ్యాయి. 2025లో తొలి ఆరునెలల్లోనే 1,228 కేసులు వెలుగు చూశాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో కేసులు నమోదవుతున్నట్లు ఫిజ్ ఆరోగ్య శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. బ్లూటూత్ బ్రెడ్, ఈ వైరస్ వ్యాప్తికి కారణమవుతోంది. డ్రగ్స్ కొనుగోలు చేయడానికి డబ్బులు లేనివారు.. కిక్ కోసం అప్పటికే వాటిని తీసుకున్న వ్యక్తుల రక్తాన్ని ఎక్కించుకోవడమే ఈ ట్రెండ్ (సాధారణంగా బ్లూటూత్ ద్వారా డేటాని ఒక ఫోన్ నుంచి మరో ఫోన్ కి షేర్ చేసినట్టుగానే ఇక్కడ రక్తాన్ని పంచుకోవడం), క్రిస్టల్ మెథ్ డ్రగ్ వాడకం ఈ పరిస్థితి కారణమైంది. ఇలా ఒకరి రక్తాన్ని మరొకరు ఎక్కించుకోవడానికి అసురక్షిత పద్ధతులను అనుసరిస్తుండటంతో హెచ్ఐవీ వ్యాప్తి పెరుగుతోంది. ఈ డ్రగ్స్ మన ఆలోచనలు, భావోద్వేగాలను నియంత్రిస్తాయని, దాని ప్రభావంతో ఉన్న వ్యక్తులు దుందుడుకుగా ప్రవర్తించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. పేజీలో హెచ్ఐవీ వ్యాప్తి అనేది ఆరోగ్యపరమైన సమస్య మాత్రమేకాదు. ఇది సమాజ పురోగతిని దెబ్బతీసే ఒక ముప్పు” అని యూఎన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ వైరస్ వ్యాప్తిని కట్టడి చేయడానికి వైద్య సదుపాయాలను మెరుగుపర్చాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు. కాగా.. బీచ్లు, ప్రకృతి అందాలు, రిసార్టులతో ఫిజీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతేడాది ఆ దేశంలో 9,86,367 మంది పర్యటించారని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.





# పరుగుల సునామీ

## అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో వీర విహారం చేసిన వైభవ్ సూర్యవంశీ

## ఫోర్లు, సిక్సర్లతో ఇంగ్లండ్ బౌలర్లపై దండయాత్ర - 80 బంతుల్లో 175 పరుగులు

**ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్-2026లో భారత యువ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మెగా టోర్నమెంట్లో ఇప్పటివరకు ఏ ఆటగాడికీ సాధ్యం కాని అరుదైన ఘనత సాధించాడు వైభవ్.**

ఐపీఎల్, యూత్ వన్డేల్లో అతిపిన్న వయసులోనే అత్యంత వేగవంతమైన సెంచరీలు నమోదు చేసిన వైభవ్. ప్రస్తుతం అండర్-19 వరల్డ్‌కప్ టోర్నీలో బిజీగా ఉన్నాడు. శుక్రవారం టైటిల్ పోరులో ఇంగ్లాండ్‌తో తలపడుతున్న ఆయుశ్ మాత్రే బృందం.. హరారే వేదికగా టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లలో ఆరోన్ జార్జ్ 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. 14 ఏళ్ల సూర్యవంశీ కాసేపు ఇంగ్లీష్ బౌలర్లపై దయచూపి.. ఆ తర్వాత దండయాత్ర చేశాడు. అది మాములు దండయాత్ర కాదు.. దయగాడి దండయాత్ర అన్నట్లు సాగింది అతడి బ్యాటింగ్.

ఫలితంగా తొలి 32 బంతుల్లో అర్ధ శతకం, 55 బంతుల్లో సెంచరీ మార్కును అందుకున్నాడీ చిచ్చరపిడుగు. ఆ తర్వాత టాప్‌గేర్‌లోకి వెళ్లి సునామీ సృష్టించాడు.

ఈ క్రమంలో 71 బంతుల్లోనే 150 పరుగులు పూర్తిచేశాడు వైభవ్. ఒకానొద దశలో డబుల్ సెంచరీ చేస్తాడని అంతా భావించారు. కానీ 80 బంతుల్లో 175 పరుగులు చేసి.. మానీ లమ్స్ డెన్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ థామస్ రెవ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో ఇంగ్లీష్ బౌలర్లు ఊపిరి పీల్చుకున్నారు. వైభవ్ క్రీజులో ఉన్నంతసేపూ ఇంగ్లాండ్ బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించాడు.

వైభవ్ 175 పరుగుల్లో 15ఫోర్లు, 15 సిక్సర్ల ఉన్నాయంటే.. అతడు ఏ రేంజ్‌లో విధ్వంసం సృష్టించాడో అర్థం చేసుకోవచ్చు. ఈ తుది పోరులో ప్రారంభంలో ఐదు సిక్సర్లుబాదిన సూర్యవంశీ..ఈ ఎడిషన్ లో ఇరవై సిక్స్‌లు పూర్తిచేసుకున్నాడు.తద్వారా అండర్ -19 వరల్డ్‌కప్ టోర్నీలో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్‌గా ఈ లెఫ్ట్‌హ్యాండర్ బ్యాటర్ చరిత్రకెక్కాడు.

### అండర్-19 వరల్డ్ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్లు

| | |
|---|---|
| *వైభవ్ సూర్యవంశీ* | *- 33 (2026)* |
| *డెవాల్డ్ బ్రెవిస్* | *- 18 (2022)* |
| *ఫిన్ అలెన్* | *- 18 (2016, 2018)* |
| *జాక్ బర్న్‌హామ్* | *- 15 (2016)* |
| *మైకేల్ హిల్* | *- 14 (2008)* |
| *నికోలస్ పూరన్* | *- 14 (2014)* |

### అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు..

*15-వైభవ్ సూర్యవంశీ(భారత్)ఎం.ఇంగ్లాండ్-2026*
*12-మైఖేల్ హిల్(ఆస్ట్రేలియా)ఎం.నమీబియా-2008*
*11-క్రెయిగ్ సిమ్మన్స్(ఆస్ట్రేలియా) ఎం.కెన్యా-2002*

వైభవ్ సూర్యవంశీ గతంలో తన పేరిట (14 సిక్సర్లు) ఉన్న ఈ రికార్డును తాజాగా తనే బ్రేక్ చేశాడు. ఇదే టోర్నీలో దుబాయ్‌లో యూఏఈ జట్టుపై 14 సిక్సర్లు బాదాడు. తాజాగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తుది పోరులో 15 సిక్సర్లు కొట్టాడు.

# ఆరోస్సారి



## అండర్-19 ప్రపంచ కప్ విజేత భారత్

## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ వైభవ్ సూర్యవంశీ

**అండర్-19 ప్రపంచ కప్-2026లో యువ భారత్ చరిత్ర సృష్టించింది. హరారే వేదికగా జరిగిన ఫైనల్‌లో ఇంగ్లాండ్ ను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ఇప్పటివరకు పదిసార్లు ఫైనల్‌కు చేరిన భారత్.. ఆరోసారి టైటిల్‌ను ముద్దాడింది.**

అండర్-19 ప్రపంచ కప్‌లో యువ భారత్ చరిత్ర సృష్టించింది. శుక్రవారం జరిగిన తుది పోరులో ఇంగ్లాండ్ జట్టును టీమిండియా చిత్తుగా ఓడించి విశ్వ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 100 పరుగుల తేడాతో ఇంగ్లీష్ జట్టును ఓడించింది. దీంతో ఆరోసారి ప్రపంచ కప్‌ను యంగ్ ఇండియా ముద్దాడింది. హరారేలో జరిగిన టైటిల్ పోరులో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 14ఏళ్ల చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ 80 బంతుల్లో (175) విధ్వంసకరమైన బ్యాటింగ్ చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచిన భారత్ మొదట బ్యాటింగ్ చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ టోర్నీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. 14ఏళ్ల ఈ చిచ్చర పిడుగు తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. కేవలం 80 బంతుల్లో 175 పరుగులు (15 ఫోర్లు, 15 సిక్సర్లు) చేసి ఫైనల్ మ్యాచ్ చరిత్రలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ప్లేయర్ గా నిలిచాడు. అతడితో పాటు కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), అభిజ్ఞాన్ కుందు(40), కాన్షిక్ చౌహాన్ (37), త్రివేది(32), విహాన్ మల్హోత్ర (30) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3, సెబాస్టియన్ మోర్గాన్, అలెక్స్ గ్రీన్ తలా రెండు వికెట్లు సాధించారు.



### ఫాల్కనర్ శతకం వృథా..

అనంతరం 412 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. కాలేబ్ ఫాల్కనర్ చేసిన సెంచరీ వృథా అయింది. ఓవైపు క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నప్పటికి ఫాల్కనర్ మాత్రం తన ప్రయత్నం ఆపలేదు. ఫాల్కనర్ బంతుల్లో 115 పరుగులు చేసి చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. అతడి కంటే ముందు ఓపెనర్ బెన్ డాకిన్స్ (66), థామస్ రెవ్(31) తమ వంతు ప్రయత్నం చేశారు. మిగతా బ్యాటర్లు మొత్తం దారుణంగా విఫలమయ్యారు.

ఒకానొక దశలో 171/3తో జోరు మీద ఉన్న ఇంగ్లాండ్... కాసేపటికే 177/7తో కష్టాల్లో పడింది. ఈ క్రమంలో ఫాల్కనర్ వచ్చి వీరోచితంగా పోరాడాడు. జేమ్స్ మింటో, ఫాల్కనర్ 8వ వికెట్‌కు 92 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరి భాగస్వామ్యాన్ని అంబరీష్ విడగొట్టాడు. 269 పరుగుల వద్ద మింటోను అంబరీష్ పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత భారత్ విజయం లాంఛనమైంది. ఇక భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబరీష్ 3, కాన్షిక్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ తలో రెండు వికెట్లు సాధించారు. ఫైనల్లో భారీ సెంచరీతో చెలరేగిన వైభవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు.



# ఎన్టీఆర్... తెలుగు సినిమా లెజెండ్




నిర్మాత మురారి 'గోరింటాకు' షూటింగు కోసం యూనిట్‌తో వైజాగ్ వెళ్లారు. అదే టైంకి ఎన్టీఆర్ పోలీసుల కోసం నిధులు సేకరించడానికి రైల్లో అక్కడికి వచ్చారు. ఎవరో ఆయనకు చెప్పారు... దాసరి దర్శకత్వంలో సినిమా షూటింగు జరుగుతోందని... నిర్మాతెవరో కనుక్కుని ఆర్టిస్టులందరినీ పెరేడ్ గ్రౌండ్స్‌లోని కార్యక్రమానికి తీసుకు రమ్మనమని ఎన్టీఆర్ మనిషిని పంపారు.

మురారి నాగేశ్వరరావు ఫ్యాన్.. ఒళ్లు మండి.. ఆయన ప్రోగ్రాం కోసం మనం షూటింగు కాన్సిల్ చేసుకుని వెళ్లడ మేమిటి... దాసరికి చెబితే ఆయన ఒప్పు కోరు అని వచ్చిన మనిషిని దాసరి దగ్గరికి పంపారు. 'అలాగే, అందరం వస్తాం' అని చెప్పి పంపించేశారు దాసరి.

మురారికి చికాకేసింది.. దాసరితో "కావాలంటే మీరు వెళ్లండి, నేన్రాను" అని చెప్పేశారు. సావిత్రి అది విని 'అలా అనవచ్చా? మేమందరం వుండగా నీ దగ్గరకే మనిషిని ఎందుకు పంపారు? నిర్మాతగా గౌరవం యిచ్చినట్లే కదా" అన్నారు. ఈలోపు దాసరి 'సాయంత్రం ఫంక్షన్‌కు దండలు ఏర్పాటు చేయండి' అని ప్రొడక్షన్ వాళ్లకు చెప్పారు.మురారికి యింకా కోపం వచ్చింది వచ్చింది- 'దండలు మీరందరూ వేస్తే వేయండి, నేను అక్కడకు వచ్చినా దండా అదీ ఏం వేయను" అన్నారు.

అప్పుడు శోభన్‌బాబు... మనం అక్కడికి వెళ్లగానే ఆయన నిన్నే ముందు పిలుస్తారు, నువ్వు దండ వేస్తావు. ఆ తర్వాత నీ మాటలు, చేతలు నీ అధీనం లో వుండవు" అన్నారు. దానికి మురారి 'సొల్లు కబుర్లు చెప్పకు" అన్నారు.. 'దమ్ముంటే పందెం కాయి' అన్నారు శోభన్‌బాబు. పక్కనే వున్న చలం, దాసరి కూడా పందెం అన్నారు. "ఓడిపోతే రేపు మీ అందరికీ లంచ్‌లో స్వీట్లు, కోడి కూర" అన్నారు మురారి పంతంగా.

సాయంత్రం మీటింగులో వేదికపై ఎన్టీఆర్ మైక్ వద్దకు వచ్చి..' అందరికీ స్వాగతం, యువచిత్ర యూనిట్టంతా వచ్చినందుకు నిర్మాత మురారి గారికి ధన్యవాదాలు" అని "రండి మురారి గారూ" అంటూ వేదికపైకి పిలిచారు. మురారికి కాళ్లలో వణుకు ప్రారంభమైంది. కదలట్లేదు... సావిత్రి గారు నవ్వుతూ "నిన్నే పిలుస్తున్నారు, వెళ్లు" అన్నారు. శోభన్‌బాబుకి మురారి పరిస్థితి అర్థమై ఆయన చెయ్యి పట్టుకుని స్టేజీ దాకా తీసుకెళ్లారు. తర్వాత దాసరి, సావిత్రి, శోభన్, చలం – అందర్నీ వేదికపై ఆహ్వానించారు. సావిత్రి పైకి రాగానే ఎన్టీఆర్ భార్య బసవతారకం




గారికి నమస్కరించారు. అది చూడగానే మురారి లేచి తనూ ఆవిడకు నమస్కరించారు.

కాసేపటికి దాసరి మైక్ తీసుకుని యూనిట్ అందర్నీ పరిచయం చేయడం మొదలుపెట్టారు. మొదటగా మురారి పేరు చదివారు... మురారి దండ వేయడం, ఎన్టీఆర్ 'రండి మురారి గారూ' అంటూ దగ్గరకు తీసుకోవడం జరిగాయి. మర్నాడు షూటింగు లంచ్‌లో అందరికీ స్వీట్లు, కోడికూర...

ఇదెలా జరిగిందో తనకే తెలియలేదంటారు మురారి. 'నా చేతికి ఎవరు దండ యిచ్చారో, నేను ఎలా వేశానో నాకే తెలియదు. తర్వాత ఏం జరిగిందో నాకు యిప్పటికీ గుర్తులేదు. తెలియని అనుభూతి. నాలో నేను లేను. నిజంగానే ఆయన రారాజు." అని రాసుకున్నారు తన ఆత్మ కథ 'నవ్విపోదురు గాక'లో.

**ఎన్టీఆర్ తెలుగు సినిమా లెజెండ్.**

ఎన్టీఆర్ వంటి నటుడు అంతకుముందు దాకా తెలుగు తెరపై ఉద్భవించలేదు.

సినిమాని ప్రేమించే వ్యక్తికి ఎన్టీఆర్ అంటే ఇంత వరకే...

రాజకీయంగా చూస్తే కులాన్ని నమ్ముకుని రాజకీయాల్లో కుప్పి గంతులు వెయ్యలేదు.

చాలా నిజాయితీగా ఉన్నారు.

దళపతి విజయ్‌కి షాక్ ఇచ్చిన కోర్టు..

# ఆ పిటిషన్ కొట్టివేత



దళపతి విజయ్‌కి మద్రాస్ హైకోర్టు షాక్ ఇచ్చింది. విజయ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. విజయ్ వేసిన రిట్ పిటిషన్‌పై జస్టిస్ సెంథిల్ కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖకు అనుకూలంగా తీర్పునిచ్చారు.

చెన్నై: తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత దళపతి విజయ్‌కి మద్రాస్ హైకోర్టు షాక్ ఇచ్చింది. విజయ్ వేసిన పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. ఆదాయ పన్ను పెనాల్టీకి సంబంధించి విజయ్ వేసిన రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్‌కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖకు అనుకూలంగా తీర్పునిచ్చారు. విజయ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే..

2015 సంవత్సరంలో ఆదాయ పన్నుశాఖ అధికారులు విజయ్ ఇంట్లో సోదాలు నిర్వహించి పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత విజయ్ ఆదాయ పన్ను రిటర్న్ ఫైల్ చేస్తూ.. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తనకు రూ.35.42 కోట్లు ఆదాయం వచ్చినట్లు చూపించారు. అయితే పులి సినిమా కోసం ఆయన తీసుకున్న రూ.15 కోట్లు ఆ లెక్కలో చూపించ లేదని అధికారులు గుర్తించారు. 1.5 కోట్ల రూపాయల పెనాల్టీ వేస్తూ 2022 జూన్ 30న నోటీసులిచ్చారు.

ఆదాయ పన్ను శాఖ అధికారుల నోటీసులకు వ్యతిరేకంగా విజయ్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో రిట్ పిటిషన్ వేశారు. సింగిల్ జడ్జి ఈ పిటిషన్‌పై విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా 2022 ఆగస్టు 16న ఇంటీరియమ్ స్టే వేశారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ సెంథిల్‌కుమార్.. విజయ్ వేసిన పిటిషన్‌ను కొట్టి వేశారు.

# కొరటాల టైం మొదలైనట్టేనా!

ఒక దశలో దేవర-2 ఆపేసే ఆలోచన కూడా చేశారు. కానీ కొరటాల శివ దేవర-2 మీద రెండేళ్లు వర్క్ చేసి ఫైనల్ గా ఒక మంచి కథతో రెడీ చేశాడని తెలుస్తుంది. దేవర తర్వాత కొరటాల శివ కెరీర్ డైలమాలో పడిపోయిందని తెలిసిందే. అంతకుముందు ఎన్టీఆర్‌కి జనతాగ్యారేజ్ లాంటి సక్సెస్ ఇచ్చాడని కొరటాల శివతో దేవర అంటూ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేశాడు తారక్. ఐతే దేవర సినిమాపై ఉన్న ఎక్స్ పెక్టేషన్స్‌ని రీచ్ అవ్వలేకపోయింది. సినిమా



కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా దేవర పార్ట్ 1 వల్ల ఎన్టీఆర్ డిజప్పాయింట్ అయ్యాడు. ఐతే దేవర సెకండ్ పార్ట్ ఉంటుందా లేదా అన్న డిస్కషన్ నిన్న మొన్నటిదాకా జరిగింది.

## చరణ్ నెక్స్ట్.. 'మైత్రీ' సౌండ్ లేదేంటి?


స్టార్ హీరో రామ్‌చరణ్.. ఇప్పుడు పెద్ది మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమా.. సమ్మర్ కానుకగా థియేటర్స్‌లోకి రానుంది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఆ మూవీని చరణ్ బర్త్‌డే స్పెషల్‌గా మార్చి 27వ తేదీన రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకున్నారు మేకర్స్. కానీ కొన్ని కారణాల వల్ల ఏప్రిల్‌కు వాయిదా



వేయగా.. చరణ్ కాస్త లేట్‌గా థియేటర్స్‌లో సందడి చేయనున్నారు. అయితే పెద్ది సినిమా సంగతి పక్కన పెడితే.. ఇప్పుడు చరణ్ నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం సోషల్ మీడియాలో నెటిజన్లు, సినీప్రియులు డిస్కస్ చేసుకుంటున్నారు. నిజానికి.. పెద్ది తర్వాత జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తో వర్క్ చేయనున్నట్లు ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది.

# డార్లింగ్ పేరిట మరో అరుదైన రికార్డు

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ప్రభాస్ తక్కువ టైమ్ లోనే హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాహుబలి సినిమాతో విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్న ప్రభాస్ ఆ తర్వాత ప్రతీ సినిమాతో తన క్రేజ్ ను




అమాంతం పెంచుకుంటూ వెళ్తున్నారు. సినిమా సినిమాకీ తన ఫాలోయింగ్ తో పాటూ మార్కెట్‌ను పెంచుకుంటూ వస్తున్న డార్లింగ్ పేరిట ఇప్పటికే ఎన్నో రికార్డులున్నాయి. తిరుగులేని ఫాలోయింగ్ సంపాదించుకున్న డార్లింగ్ బాహుబలి తర్వాత ప్రభాస్ నుంచి వస్తున్న సినిమాలన్నీ పాన్ ఇండియా రేంజ్ లోనే తెరకెక్కడంతో ఆయన తన రేంజ్ పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ స్థాయికి పెరిగింది. అందుకే ప్రభాస్ కు ఇండియానే కాకుండా విదేశాల్లో కూడా తిరుగులేని స్టార్‌డమ్ సొంతమైంది. ఆయన్నుంచి కొత్త సినిమా వస్తుందంటే కేవలం తెలుగు ఆడియన్స్‌కు మాత్రమే కాకుండా విదేశాల్లోని మూవీ లవర్స్‌కు కూడా పండగే. అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఇక అసలు విషయానికొస్తే ప్రభాస్ ఇప్పుడో సరికొత్త రికార్డును సృష్టించారు. జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ అనన్ మ్యాగజైన్ బ్యాక్ కవర్ పై ప్రభాస్ కనిపించి రికార్డు నెలకొల్పారు. ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించనున్న తొలి ఇండియన్ సోలో హీరో ప్రభాసే కావడం విశేషం. ఫిబ్రవరి 10న ఈ మ్యాగజైన్ ఇష్యూ నెంబర్ 2483 బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ఫోటో ఉండనుంది.

గతంలో మ్యాగజైన్‌పై కనిపించిన ఎన్టీఆర్, చరణ్ ఈ మ్యాగజైన్‌లో ప్రభాస్‌కు వరల్డ్ వైడ్‌గా ఉన్న ఆదరణను, మరీ ముఖ్యంగా ఆయనకు జపాన్ ఆడియన్స్‌లో ఏర్పడిన అభిమానాన్ని స్పెషల్‌గా ప్రస్తావించినట్టు తెలుస్తోంది. అయితే గతంలో ఆర్ఆర్ఆర్ రిలీజ్ తర్వాత రామ్ చరణ్, ఎన్టీఆర్ కలిసి ఆ మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ప్రభాస్‌కు సోలోగా ఆ గౌరవం దక్కడం విశేషమనే చెప్పాలి. కాగా ఇప్పటికే ఆ కవర్ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# టాలీవుడ్ అంతా వారి చేతుల్లో?

**తరుణ్ భాస్కర్ ఏమన్నారంటే...**

టాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ గురించి అందరికీ తెలిసిందే. వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. టాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ గురించి అందరికీ తెలిసిందే. వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. స్పెషల్ స్టోరీలు, వినూత్న ప్రయత్నాలతో న్యూ ఏజ్ స్టోరీ మేకర్ గా క్రేజ్ సొంతం చేసుకున్నారు. పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది వంటి చిత్రాలతో యువతకు బాగా దగ్గరయ్యారు. అంతే కాదు.. కొత్త తరహా కథలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. అదే సమయంలో అనేక సినిమాల్లో నటించారు తరుణ్ భాస్కర్. మహానటి మూవీతో యాక్టర్ గా కూడా కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆయన.. ఇప్పటి వరకు ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేసి



మెప్పించారు. అయితే అలా దర్శకుడిగా, నటుడిగా ఇప్పటికే పలు హిట్స్ అందుకున్న తరుణ్ భాస్కర్.. టాలీవుడ్‌లో తన జర్నీ, సవాళ్లు, అపోహలు సహా పలు విషయాలపై రీసెంట్‌గా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.